నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | జూన్ 08, 2024 | www.navatelangana.com

విద్యార్థులకు అభినందనలు



నవతెలంగాణ- మహబూబ్ నగర్
ఆర్‌కే స్పోర్ట్స్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బ్లాక్ బెల్టులు సాధించిన విద్యార్థులను శుక్రవారం డీఎస్పీ వెంకటేశ్వర్లు అభినందించారు. విద్యార్థులకు బ్లాక్ బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ రవికుమార్ మాటాడుతూ శివప్రసాద్, అఖిలేష్, దీక్షితులు బ్లాక్ బెల్టులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అకాడమీ సలహాదారులు ఎంఎస్.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు పాడిఆవు మృత్యువాత

నవతెలంగాణ-గండీడ్
పిడుగుపాటుకు పాడి ఆవు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకున్నది.బాధితుడు,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వేపూరి చెన్నయ్య వ్యవసాయంతో పాటు ఇటీవలఅప్పుచేసి పాడి ఆవును కొనుగోలు చేశాడు. సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షానికి పిడుగు పడడంతో తన పాడి ఆవుమృత్యువాత పడిందని చేసిన అప్పు తీరక ముందే తన ఆవు మృతి చెందిందని ,ప్రభుత్వ పరంగా ఆదు కోవాలని బాధితులు వేడుకుంటున్నాడు.



సర్కార్ బడి పిల్లలు సత్తా కలిగిన పిడుగులు

నవతెలంగాణ- మిడ్జిల్



ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య,విశాలమైన గదులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని సర్కారు బడి పిల్లలు సత్తా కలిగిన పిడుగులను ఉపాధ్యాయులు వెంకటయ్య, శ్రీనివాసులు, కోటయ్య, వివిధ గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు వాడియాల ఉన్నను చిల్వేర్ ప్రచార గ్రామాలలో రాణి నిర్వహించారు.పేద విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు పాఠ్యపుస్తకాలు రేఖ రూప దుస్తులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల పైన విద్యార్థుల తల్లిదండ్రులకు అహగాన కల్పించారు. ప్రవేట్ పాఠశాల కి వెళ్తే తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడతారని ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి కాల్వల పరిశీలన



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
పట్టణంలోని పలు వాడలు కాలనీలో వరద నీటిని సులువుగా పంపించే విధంగా మురుగునీటి కాల్వలను శుభ్రం చేయించామని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ తెలిపారు. శుక్రవారం శ్రీనివాస కాలనీ, వీరన్న పేటలోని డబుల్ బెడ్రూం లో డ్రైనేజీ వ్యవస్థ వల్ల అవస్థలు పడుతున్న కాలనీ వాసులు, తమ సమస్యను చెప్పిన వెంటనే పరిశీలించి త్వరిత గతిన సమస్య పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో చెత్తను కాలువలో వేయకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నట్లు వారు తెలిపారు.మన ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి నిరంతరం అధికారులతో సమీక్షిస్తూ పట్టణంలోని ఏ సమస్యలను తన దృష్టికి వచ్చిన తక్షణమే పరిష్కరించాలని తెలిపారని వారు వెల్లడించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ సిబ్బంది ఇతర కాలనీ వసూలు పాల్గొన్నారు.

పెట్రోల్ పంపుల పై లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్
మహబూబ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు లపై లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పెట్రోల్ బంక్ ల పై అందుతున్న సీఆర్‌పిఓ సంస్థ ఫిర్యాదు నేపథ్యంలో లీగల్ మెట్రాలజీ శాఖ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పలు పెట్రోల్ పంపులపై తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా లక్ష్మీ నరసింహ ఫీలింగ్ స్టేషన్, బృందావన ఫీలింగ్ స్టేషన్, సఫా ఫీల్లింగ్ స్టేషన్ లపై తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలలో ఎటువంటి ఉల్లంఘనలు బయల్పడలేదు. ఈ సందర్భంగా పెట్రోల్ పంపు వారు ప్రతి రోజు తమ యొక్క పెట్రోల్ పంపులు సరిగా పనిచేస్తున్నాయా లేదా అనే విషయాన్ని పెట్రోల్/డీజిల్ డెలివరీ ద్వారా నిర్ధారించుకోన్న తర్వాతే వారి యొక్క పంపులను వాడాలి. వారి పంపులకి ప్రతి సంవత్సరం విధిగా వెరిఫికేషన్ సర్టిఫికెట్ తీసుకోవాలి. వెరిఫికేషన్ సర్టిఫికెట్ కాల పరిమితి ముగిసిన తర్వాత వాడినట్లయితే వారిపై కేసు నమోదు అవుతుంది కావున పెట్రోల్ పంపు వారు తప్పనిసరిగా వెరిఫికేషన్ చేయించుకుని సర్టిఫికెట్ తీసుకున్నకే వాడాల్సి ఉంటుంది. వినియోగదారులు కోరినట్లయితే ఐదు లీటర్ల క్యాన్ తో డెలివరీ లను చెక్ చేసి చూపించాలి అని జిల్లా లీగల్ మెట్రోలాజీ అధికారి పి రామకృష్ణ పేర్కొన్నారు. పై నిబంధనలు ఉల్లంఘించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి అని హెచ్చరించారు. ఈ సందర్భంగా వినియోగదారులు వారికి ఎటువంటి కంప్లైంట్ ఉన్న లీగల్ మెట్రోలజీ శాఖ కార్యాలయం ను సంప్రదించవచ్చని లేదా వాట్సాప్ ద్వారా ఫోన్ నెంబర్ 9010651783 కు కంప్లైంట్ నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు.

ప్రారంభమైన రెండొవ స్పెల్ మూల్యాంకనం

- ఐదు సబ్జెక్టుల అధ్యాపకులకు కీలక సూచనలు



నవతెలంగాణ-మహబూబ్ నగర్
ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపు రెండవ స్పెల్ మూల్యాంకనం ప్రారంభిం చినట్లు క్యాంప్ అధికారి జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ తెలిపారు. శుక్రవారంకెమిస్ట్రీ, కామర్స్, బాటనీ, జువాలజీ, హిస్టరీ ఐదు సబ్జెక్టుల మూల్యాంకన సిబ్బందికి తగు సూచనలు జారీ చేస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపులో విధులు నిర్వహించేవారు బోర్డు నిబంధనల మేరకు అతి జాగ్రత్తగా మూల్యాంకనం చేయాలని ఆదేశించారు. బాలుర జూనియర్ కళాశాలలో స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంపులో కీలక విధులు నిర్వర్తిస్తున్న వ్యాల్యువేషన్ అధికారులు, వారి రిజిస్టర్లను, వసతులను, పని తీరును పరిశీలించి ఎగ్జామినర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రెండవ స్పెల్ మూల్యాంకన సిబ్బంది నియామకం తో పాటు మూల్యాంకనంలో తరచుగా ఏర్పడుతున్న దోషాలను నివారించాలని బోర్డు సూచనల మేరకు చీఫ్ ఎగ్జామినర్లు, ఎగ్జామినర్లు బబ్లింగ్ దోషాలు, పోస్టింగ్, టోటలింగ్ లోపాలు తదితర అంశాల పట్ల అతి జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. ఎక్కడైనా సందేహం వస్తే చీఫ్ ఎగ్జామినర్లను సంప్రదించాలని తెలిపారు.మూల్యాంకన సిబ్బంది క్యాంపు వేళలను ఖచ్చితంగా పాటించాలని ఉదయం 10 గం. ల నుండి సాయంత్రం 5 గం. ల వరకు ఉదయం 15 పేపర్లు, మధ్యాహ్నం 15 పేపర్లు మదింపు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సిబ్బంది తమ-తమ సెల్ ఫోన్లను చీఫ్ ఎగ్జామినర్ల వద్ద ఉంచాలన్నారు. మూల్యాంకన సమయంలో సెల్ ఫోన్లలో మాట్లాడరాదని సూచించారు. ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు అధ్యాపకులను సకాలంలో మూల్యాంకన కేంద్రానికి పంపించాలని సూచించారు.ఈ సమావేశంలో చీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్ రావు, ప్రిన్సిపాళ్లు భగవంత చారి,ఉమా మహేశ్వర్, అధ్యాపకులు రవీందర్, ఏసీఓలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పదవి రేసులో డీకే అరుణ

- మహిళా కోటలో కేబినెట్‌లోకి బీజేపీ ఉపాధ్యక్షురాలుకు అవకాశం..
- ఏ అవకాశం ఇచ్చినా స్వీకరిస్తానంటున్న అరుణ
- మంత్రిగా అవకాశమిస్తే పాలమూరు అభివృద్ధి అవుతుందా..?
- పార్టీ క్యాడర్, నాయకులు



ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో శుక్రవారంతో ఎన్నికల కోడ్ ముగిసింది. తెలంగాణ ప్రభుత్వం ఇక అభివృద్ధిపై దృష్టి పెడుతుందని ఎమ్మెల్యేలు, మంత్రులు అంటున్నారు.పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో 8 స్థానాలలో బీజేపీ విజయం సాధించింది. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టనున్నది. ఇదే సమయంలో తెలంగాణ నుంచి మంత్రివర్గంలో ఎవరిని తీసుకుంటారనే చర్చ మొదలయ్యింది.పాలమూరు నుంచి గెలిచిన మాజీ మంత్రి డీకే అరుణకు కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయనే చర్చ ఊపందుకున్నది.

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి
మహబూబ్‌నగర్ నుంచి సీడబ్ల్యూసీ మెంబరు చల్లా వంశీచంద్‌రెడ్డి మీద 4500 ఓట్ల మేజార్టీతో గెలిచారు. మొదటి నుండి రాజకీయాలలో చురుకైన పాత్ర పోషిస్తున్న డీకే అరుణ బీజేపీలో సైతం ఉన్నత పదవిలో ఉన్నారు. 2020 లో బీజేపీలో చేరగానే ఆమెకు ఆపార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా పదవి ఇచ్చి గౌవరించారు. ఆమెది రాజకీయ కుటుంబం. గద్వాల నుంచి బర్త భరత్‌సింహారెడ్డి, బావ సమరసింహారెడ్డి నారాయణపేట నుంచి తండ్రి చిట్టెం నర్సింరెడ్డి సైతం ఎమ్మెల్యేగా గెలిచారు. రాజకీయ నేపథ్యం కల్గిన అరుణ కుటుంబం అంటే తెలియని వారు ఉండరు. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఆమే గెలిచిన తర్వాత అదిష్టానం ఆమెకు మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.తెలంగాణలో డీకే అరుణతో కిషన్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి బండిసంజయ్, రఘునందన్‌రావులు ఎంపీలుగా గెలిచి మంత్రి పదవి కోసం పోటీ పడుతున్నారు. డీకే అరుణ 2004-2009లో వైఎస్ ప్రభుత్వంలో ఆమే పౌరసరఫరాల శాఖను ఇచ్చారు. ఆతర్వాత రోశయ్య మంత్రివర్గంలో చిన్నతరహ పరిశ్రమలు, చెక్కెర, ఖాదీ పరిశ్రమలు శాఖ నిర్వహించారు. 2014 - 2018లో గద్వాల నుంచి సమాజీవాది పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర ఆమెకుంది. ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్ చేతిలో పరాజయం పాలైనా తర్వాత ఆమె బీజేపీలో చేరారు. బీజేపి నాయకత్వం వెంటనే ఆమెకు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలను అప్పగించారు.2024లో ఎప్రిల్‌లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో గెలిచిన డీకే అరుణ మంత్రి పదవిపై దృష్టి సారించారని తెలుస్తోంది. జాతీయ నాయకురాలే గాక పాలమూరు నుండి ఆమెకు అవకాశం ఇస్తే... బీజేపీ బలోపేతం అవుతుందన్న ఆలోచనలో పార్టీ నాయకత్వం ఉంది. బీజేపి గుర్తించి మంత్రిగా అవకాశం ఇస్తే... చిత్త శుద్ధితో నిర్వహిస్తానని డీకే అరుణ, ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన నాయకురాలు నేను బీజేపీలో చేరిన నాటినుండి ఇప్పటి వరకు కేంద్ర నాయకులను ఏ అవకాశం ఇవ్వాలని కోరలేదు. నా యొక్క చిత్తశుద్దిని చూసి అవకాశం కల్పిస్తే...పార్టీతో పాటు దేశంలో అభివృద్ధికోసం పాటుపడుతాను. గెలిచిన తర్వాత రాజకీయాల కలీతంగా కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేయడమే నాకు తెలిసిన రాజకీయం.



గ్రూప్-1 పరీక్ష నిర్వహణను పక్కాగా నిర్వహించాలి

- నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణను పక్కగా నిర్వహించాలని నిబంధనలు పక్రబంధీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిపార్టుమెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, ఐడెండిఫికేషన్ ఆఫీసర్లకు, రూట్ ఆఫీసర్లకు గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈనెల 9 వ తేదీన నిర్వహించబడుతున్న గ్రూప్ -1 పరీక్ష ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్, తాగు నీరు సౌకర్యం, లైట్ లు, ఫ్యాన్ లు,వర్కింగ్ కండిషన్ లో ఉన్నాయా పరిశీలించాలని అన్ని వసతులు ఉండాలని ఆదేశించారు.డిపార్మెంట్ ఆఫీసర్లు కేంద్రాలలో సీటింగ్ అరేంజ్మెంట్, వసతులు పరిశీలించాలన్నారుజ ఆడ, మగ అభ్యర్థులకు విడివిడిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలని, ఇతరులను అనుమతించవద్దని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలించాలన్నారు. ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు అభ్యర్థుల ఐడి కార్డులతో హాల్ టిక్కెట్లను పరిశీలించాలని, పరీక్షా కేంద్రాలలో ఎవరికీ మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. ఒక చీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రం ఎమర్జెన్సీ కోసం అనుమతి ఉందని తెలిపారు.పరీక్ష కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ టీమ్ ను ఫస్ట్ ఎయిడ్ మందులతో, ఓఆర్ఎస్.ప్యాకెట్ లతో సిద్ధంగా ఉండాలన్నారు. ఆర్‌టీసీ విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలం లో చేరే విధంగా తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలన్నారు.విద్యుత్ శాఖ విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.పరీక్షా కేంద్రాల్లో మున్సిపల్ అధికారులు శానిటేషన్ నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు పరీక్ష వ్రాసే అభ్యర్థులు కొన్ని సూచనలు, జాగ్రత్తలు పాటించాలని తెలియచేస్తూ కోరుతూ ఈ నెల 9 వ తేదిన జరిగే గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు 36పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం10.30 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు.ఇందులో 15 199 అభ్యర్థులు హాజరగుతున్నారని తెలిపారు.హాల్ టికెట్ ను http:// www.tspsc.gov.in వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని, హాల్ టికెట్ ను A4 పేపర్ నందు ప్రింట్ తీసుకోవాలని తెలిపారు. హాల్ టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి లేటెస్ట్ ఒరిజినల్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను గమ్‌తో అతికించాలన్నారు. అభ్యర్థులు పరీక్షహాలుకు హాల్ టికెట్ తో పాటుగా ఆధార్ కార్డు, పాస్ పోర్ట్, పాన్ కార్డ్, ఓటరు ఐడి కార్డు, ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి, బ్లూ / బ్లాక్ బాల్ పాయింట్ పెన్ ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని, ఒకవేళ హాల్ టికెట్ లో ఫోటో సరిగా ముద్రణ కాకపోయినా, లేదా కనిపించనట్లయితే అభ్యర్థి గెజిటెడ్ అధికారి/ అభ్యర్థి చివరగా చదివిన సంస్థ ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన మూడు (3) పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను, అండర్‌టేకింగ్ ఫామ్ TGPSC వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌తో) తో పాటుగా తీసుకురావాలన్నారు. అట్టి ఫోటోలు, అండర్‌టేకింగ్ ఫామ్‌ను పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు సమర్పించినట్లయితే అభ్యర్థి పరీక్షకు అనుమతించబడతారని, లేనట్లయితే అభ్యర్థిని పరీక్ష హాల్ లోకి అనుమతించబడరని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్ళేందుకు అనుమతించబడరని, పరీక్ష హాలును వదలి వెళ్ళే ముందు, అభ్యర్థి OMRఆన్సర్ షీట్ ను ఇన్విజిలేటర్‌కు అందజేయాలని, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్ ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుండి బయటకు అనుమతించబడరని, అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్ ను ఇవ్వకపోతే వారి OMR ఆన్సర్ షీట్ మూల్యాంకనం చేయబడదని తెలిపారు. చేతులకు మెహంది, టాటూలతో పరీక్షకు వెళ్లకూడదని, ఒకవేళ ఉంటే బయోమెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్ పడకపోవచ్చునని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు షుస్, సాక్స్ ధరించరాదని, కేవలము చెప్పులు మాత్రమే ధరించాలని, లిపరీక్ష కేంద్రము లోనికి ప్రవేశించడానికి ఉదయము 09.00 గంటల నుండి 10.00 గంటల వరకు అనుమతి ఉంటుందని, ఉదయం 10.00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైననూ పరీక్ష హాలు లోనికి అనుమతించబడరని తెలిపారు. పరీక్ష కేంద్రం మెయిన్ గేట్ ఉ.10.00 గం.లకు మూసివేయబడుతుందని తెలిపారు.అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా కేంద్రం యొక్క ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలని కోరారు.పరీక్ష కేంద్రము లోకి వాటర్ బాటిల్ అనుమతించరని, పరీక్ష కేంద్రం వారే తాగునీటి సౌకర్యము కల్పిస్తారని, పరీక్ష కేంద్రము లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైలు ఫోన్ లు, కాలిక్యులేటర్లు, చేతి గడియారాలు , హాండ్ బ్యాగ్ లు, బ్లూటూత్ డివైస్ లు, పెన్ డ్రైవ్ లు, రైటింగ్ ప్యాడ్‌లు, తెల్లకాగితాలు అనుమతించబడవని, పరీక్ష కేంద్రము వద్ద వస్తువులు భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లోక్ రూమ్/ స్టోరేజీ సౌకర్యం కల్పించలేదని, కాబట్టి అభ్యర్థులు ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,అదనపు ఎస్పీ రాములు ,తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రీజనల్ కోఆర్డినేటర్ లు నాగ రాజు,అధికా సుజీవన్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ- మహబూబ్ నగర్
వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని రేపు అనగా శనివారం ఉదయం 11 గంటలకు టిఎఫ్టియు జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లా సమావేశం ఉంటుందని జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ గోవిందు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వీఆర్‌ఏ సమస్యలను గత ప్రభుత్వం కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రమోషన్లు ఇచ్చారని తెలిపారు. జూనియర్ అసిస్టెంట్లుగా కొంతమంది మున్సిపల్ శాఖకు కొంతమందిని ఇరిగేషన్ శాఖకు బదిలీ చేయడం జరిగిందన్నారు. వాటిలో నేటికీ చాలా మంది విధులలో చేరలేదని, వారికి పోస్టింగ్ ఇవ్వాలని, వారు అడిగిన స్థానానికి బదిలీ చేయాలని, 55 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు లోపు ఉన్నవారికి వారి వారసులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. మరణించిన వీఆర్‌ఏల స్థానంలో వారి కుటుంబాలకి ఎలాంటి షరతులు లేకుండా ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అట్లాగే ఇప్పటివరకు వేతనాలు తీసుకోకుండా పని చేస్తున్న వారి సమస్యను పరిష్కరించాలన్నారు. ఒక నెల జీతం తీసుకొని ఇప్పటికీ జీతాలు తీసు కోకుండా ఉన్న వీఆర్‌ఏలను వెంటనే వారు అడి గిన స్థానాలకు బదిలీ చేయాలని వారి వేతనాలు ఇవ్వాలని చెప్పి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సమ స్యలు ఉద్యోగ భద్రతకై కోర్టులలో కేసులు పెండింగ్ ఉన్నాయి వాటి సమస్య పరిష్కారం కోసం తక్షణమే చర్య తీసు కోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపు ఉదయం 11 గంటలకు జరిగే సమావేశంలో సభ్యులందరూ సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

కేంద్రంలో కాంగ్రెస్‌దే నైతిక విజయం

- బీఆర్ఎస్ బీజేపీ రెండు ఒకటైనందునే బీజేపీ గెలుపు
- ఎమార్పీఎస్ వ్యవస్థాపక నాయకులు సతీష్‌మాదిగ



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి
పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్‌దే నైతిక విజయం. బిడ్డ కవిత జైలు నుంచి బయటకు తీసుకరావడానికే ఆయన అపవిత్ర కలయికకు పాల్పడ్డారు.రాబోయే కాలంలో ఏపీలో రాజకీయాలు మరిపోతాయని కేంద్రలోని బీజేపి గుడ్డుకాలం ఏర్పడక తప్పదని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక నాయకులు సతీష్‌మాదిగ అన్నారు. బిడ్డను జైలు నుంచి బయటకు తీసుకరావడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని కేంద్రానికి తాకట్టు పెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. బీజేపీకి డిపాజిట్లు రాని నియోజకవర్గాలలో విజయ తీరానికి చేర్చి బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితం అయ్యిందన్నారు.బీజేపీ చేసుకున్న రహస్య ఒప్పందం వల్లనే తెలంగాణలో బీఆర్ఎస్ తుడు చుక పెట్టుకుపోయిం దన్నారు. కొన్ని అసెంబ్లీ నియోజక వర్గాలలో ఏమాత్రం ప్రభావం చూపని బీజేపీ ఎంపి సీట్లలో ఎలా గెలిచిందని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీలో అరవింద్, ఈటల, బండి సంజయ్, రఘునందన్ రావులు ఓడిపోయి పార్లమెంటు గెలవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పార్లమెంటులో 400 సీట్ల నినాదంతో ప్రచారం చేసి 290కే పరిమితం కావడాన్ని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి టీడీపీ నేత చంద్రబాబు, నితీష్‌కుమార్ నుంచి ఏనాటికైనా ముప్పు తప్ప దని హెచ్చరించారు.

పాఠశాల మౌలిక వసతులపై నివేదిక తయారు చేయండి..

నవ తెలంగాణ వెల్దండ
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగు నివేదిక తయారు చేయాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి , ఎంఈఓ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలల హెచ్ఎంలచే సమావేశం నిర్వహించారు. ఇప్పటికే ప్రభుత్వం ద్వారా పాఠశాల అకౌంట్లో రూ. 25 వేల జమ చేయడం జరిగిందన్నారు. కొన్ని పాఠశాలలో అవసరమైన ఇప్పటికే జరిగాయన్నారు. పాఠశాలలో అవసరమైన మరిన్ని వసతుల కల్పనకు నివేదిక రూపొందించి త్వరగా అందజేయాలని ఈ సందర్భంగా వారుసూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు ,ఉపాధ్యాయులు, పాఠశాలల చైర్మన్ లు పాల్గొన్నారు.

పశువుల తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

వెల్దండ హెడ్ కానిస్టేబుల్ శంకర్ రెడ్డి

నవ తెలంగాణ- వెల్దండ
బక్రీద్ పండుగ అనే పద్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి పశువులను కఠిన చర్యలు తీసుకుంటామని వెల్దండ హెడ్ కానిస్టేబుల్ శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం కొట్ర గేట్ వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. బక్రీద్ సందర్భంగా పశువులు తరలించకుండా వాహనాల తనిఖీ చేస్తున్నందున వాహనదారులు తనిఖీకి సహకరించాలన్నారు. తనిఖీలలో సిబ్బంది కృష్ణ తదితరులు ఉన్నారు.

నిరంజన్ రెడ్డి కృషితోనే విజయం సాధించా : ఎమ్మెల్సీ

నవతెలంగాణ - వనపర్తి



తన గెలుపులో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కృషి మరువలేనిదని, ఆయన మార్గదర్శనంలో అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. హైదా రాబాద్లోని నిరంజన్ రెడ్డి స్వగృహంలో నూతన ఎమ్మెల్సీ ని మర్యాద పూర్వకంగా కలసి తనను గెలిపించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంజన్ రెడ్డి అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసి తమ ప్రజా ప్రతి నిధులను ప్రలోభపెట్టినా వాటిని సమర్థ వంతంగా ఎదుర్కొని తన రాజకీయ చతురతతో తనను గెలిపించారన్నారు. వారి మార్గదర్శకం ప్రకారం జిల్లా అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు. స్థానిక సంస్థల నాయకుల హక్కుల కోసం పోరాడుతానని తెలిపారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి దంపతులు నవీన్ రెడ్డి దంపతులను సన్మానించి అభినందనలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం | జూన్ 08, 2024 | www.navatelangana.com

డబల్ బెడ్ రూమ్ సమస్యలపై కలెక్టర్ కు వినతి



నవతెలంగాణ వనపర్తి : గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సమ్మకు కేటాయించిన పీర్లగుట్ట డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఏర్పడిన సమస్యలను వెంటనే పరిష్కరి ంచాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు శుక్రవారం వినతి పత్రం అందజే శారు.డబుల్ బెడ్ రూమ్‌ల ఇండ్ల వద్ద ప్రస్తుతం కనీస సౌక ర్యాలు లేక బాధపడుతున్నామని కలెక్టర్‌తో వివరించారు. కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రోడ్డుకు ఇరువైపులా లైట్లు వేయాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ మాజీ మంత్రి తమ దృష్టికి తీసుకువచ్చారని, అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్థామని అన్నారు. స్వయంగా ఒకసారి వచ్చి పరిశీలిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, సయ్యద్ జమీల్, కాలనీవాసులు నాగమ్మ, సుజాత, అరుణ, శేహానాజ్, వజ్రాల రమేష్ పాల్గొన్నారు.

నీటిలోనే వైద్యం



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల యందు శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి అక్కడక్కడ ఆసుపత్రి పైకప్పు నుండి నీరు కారడంతో ఆస్పత్రిలో నీరు చేరిపోయింది. దీనితో నీటిలోనే వైద్యం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇది వరకు ఎన్నోసార్లు మర మ్మతులు నిర్వహించాలని కోరిన అందుకు మరమ్మతులకు నిధులు మందులు చేయకపోవడంతో, మర మ్మతులు నోచుకోక పోవడంతో వర్షం నీటిలోనే వైద్య సేవలు అందియవలసి పరిస్థితి ఏర్పడింది.కావున త్వరగా మరమ్మతులు చేపట్టి రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని పట్టణ ,గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వర్షపు నీటితో రాకపోకలు అంతరాయం



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ప్రధాన కూడలి గాంధీ చౌక్ నందు శుక్రవారం సాయంత్రం పడిన వర్షానికి రోడ్లు అన్ని జలమయం కావడంతో రాకపోకలు తీవ్ర ఇబ్బందులు గురైంది. దీంతో గాంధీ చౌక్ నందు రోడ్ల నిర్వహణ పనులు కొనసాగుతున్నయి. ఒకవైపు రోడ్లు నిర్మించడం మరోవైపు నిర్మించకపోవడం నీటి నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కావున త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలని పట్టణ, వాహనదారులు కోరారు.

బడీడు పిల్లలను చేర్పించాలి

- బడిబాటలో తల్లితండ్రులకు అవగాహన



నవతెలంగాణ - మదనాపురం

పిల్లలను బడిలో చేర్పించి చక్కని భవిష్యత్తును అందజేయాలని ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్నారు. మదనాపురం మండల కేంద్రంతో పాటు దుప్పల్లి, కొన్నూర్,అజ్జకొలు, తిర్మలాయపల్లె తదితర గ్రామాలలో ఉపాధ్యాయులు శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.ఈ సందర్భంగా వారు ర్యాలీ చేపట్టి తల్లితండ్రులకు అవగాహన కల్పించారు.పిల్లలను చిన్నప్పటి నుండే బడికి పంపి మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తే భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకొని స్థిరపడతారని సూచించారు. చిన్న వయస్సులో మార్గాలు అదుపు తప్పితే పెద్దగా అయ్యాక ఇబ్బందులు పడక తప్పదని గుర్తు చేశారు.చదువు పట్ల మంచి ప్రోత్సాహకాన్ని అందించి క్రమశిక్షణగా ముందుకు సాగేటట్లు చొరవ తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిల్లల చదువు కోసం ఉచిత పుస్తకాలు,దుస్తులు ఇవ్వటమే కాకుండా మధ్యాహ్న భోజనం,అల్పాహారం వంటివి అందించి సహకరిస్తుందని అన్నారు.ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ వల్ల ఎంతో మంది నిరుపేద ప్రజలు తమ పిల్లలను చదివించెందుకు ఇష్టపడటం లేదని వాపోయారు.అలాంటి పరిస్థితులను అరికట్టేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోధ్యాయులు మూలే ఆంజనేయులు,పావనం చంద్రశేఖర్, ఆంజనే యులు,ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

"పదోన్నతులు బదిలీల షెడ్యూల్ విడుదలపై టీఎస్ యూటీఎఫ్ హర్షం!

- పదోన్నతులతో బలోపేతం కానున్న ఉన్నత పాఠశాలలు
- 'తీరనున్న ఉపాధ్యాయుల కొరత"

నవ తెలంగాణ-కందనూలు

గత సంవత్సరం వివిధ కోర్టు కేసుల కారణంగా నిలిచిపోయిన పదోన్నతుల బదిలీల ప్రక్రియ రేపటి నుంచి తిరిగి ప్రారంభం కానుండటంతో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ హర్షం ప్రకటించింది. ఈ మేరకు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్ శర్మ పత్రికా ప్రకటన విడుదల చేశారు. తొమ్మిదేళ్లుగా పదోన్నతులు లేకుండా ఆరు సంవత్సరాలుగా బదిలీలు లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో తీవ్ర సంక్షోభం నెలకొని ఉన్నదని టిఎస్ యుటిఎఫ్ పక్షాన గత మూడేళ్లుగా ఎన్నో పోరాటాలు చేస్తే పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ పదోన్నతులకు టెట్ తప్పనిసరి అనే కోర్టు తీర్పు కారణంగా అర్ధాంతరంగా ఆగి పోయిందన్నారు. టీఎస్ యూటిఎఫ్ పక్షాన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి తదితరులు ఢిల్లీ వెళ్లి ఎన్సీటీఇ కార్యదర్శి ని కలిసి టెట్ విషయంలో క్లారిటీ కోరగా వారు తక్షణమే స్పందించి టెట్ ఎవరెవరికి అవసరమో తెలియజేశారు. అదేవిధంగా గౌరవ హైకోర్టు కూడా 23-10-2010 కన్న ముందు నియామకమైన వారికి టెట్ మినహాయింపుతో పదోన్నతులు కల్పించవచ్చని తీర్పు ఇవ్వడంతో పదోన్నతులు బదిలీలకు మార్గం సుగమమయ్యింది. ఈ సందర్భంగా మే నెల 16 వ తేదీన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని టిఎస్ యుటిఎఫ్ నాయకత్వం మరియు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కలిసి సమస్యను వివరించగా వారు తక్షణమే స్పందించారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంకి తగుసూచనలు చేయడంతో వారిచ్చిన హామీ మేరకు రేపటి నుండి ప్రక్రియ ప్రారంభించనున్నందున ఉపాధ్యాయ లోకం మొత్తం హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర ఆడిట్ సభ్యులు కొర్ర శంకర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షు రాలు ఎం.రమాదేవి, జిల్లా కోశాధికారి జె.బాల్ రాజు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు

వైభవంగా సంతోషిమాత పూజలు.

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో గల సంతోషిమాత దేవాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర జేష్ఠ మాసం పాడ్యమి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆలయ ప్రధాన అర్చకులు అల్లాడి ప్రకాష్ శర్మ తెలిపారు.భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాలిపేద్ది భాగమ్మ,పెద్దమారూర్ రాజేశ్వరి,రాచేర్ల శివ కుమార్,వేణుగోపాలరావు, భక్తులు సరస్వతి,రాజేశ్వరి, జ్యోతి,రమాదేవి, బాలిశ్వరి,మహిళలు పాల్గొన్నారు.

గ్రూప్ -1 పరీక్షలో నియమ నిబంధనలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



నవతెలంగాణ - వనపర్తి

జూన్ 9న ఆదివారం నిర్వహించే గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి 10 గంటల లోపు పరీక్షా కేంద్రంలో హాజరు అవ్వాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. గ్రూప్ -1 పరీక్షల నిర్వహణ పై శుక్రవారం ఉదయం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఇచ్చిన నియమ నిబంధనలను తూ.చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలో అనుమతి లేదని స్పష్టంగా వివరించారు. ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలో అనుమతించాలని 10 గంటలకు గేట్ లు మూసి వేయాలని అన్నారు. 9.30 నుండి బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని సూచించారు. పరీక్ష అయిపోయే వరకు మెడికల్ ఎమర్జెన్సీ ఉంటే తప్ప మధ్యాహ్నం 1.00 గంటకు ముందు ఏ ఒక్క అభ్యర్థిని పరీక్షా కేంద్రం నుండి బయటకు పంపడానికి వీలు లేదని తెలియజేశారు. బాధ్యతలు అప్పగించిన అధికారులు, సిబ్బంది ఎలాంటి పొరపాట్లు, నిర్లక్ష్యానికి తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని హెచ్చరించారు. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ తీసుకువెళ్ళడానికి అనుమతి లేదని తెలిపారు. అధికారులు ఒకరోజు ముందుగానే కేటాయించిన పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలో కనిపించే ప్రతి ఒక్కరి అధికారిక గుర్తింపు కార్డులు, హాల్‌టికెట్ లు పరిశీలించాలి. పరీక్షల నిర్వహణకు సంబంధం లేని ఏ ఒక్కరూ పరిసరాల్లో కనిపించడానికి వీలు లేదన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు. అధికారులు, ఇన్విజిలేటర్లు సైతం ఫోన్ కానీ డిజిటల్ గడియారం కానీ తీసుకు వెళ్ళడానికి అనుమతి లేదని తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో ఎలాంటి వాహనాలు నిలపడాని వీలు లేదని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే మాత్రం చర్యలు కఠినంగా ఉంటాయనీ హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందికి ప్రొజెక్టర్ ద్వారా బాధ్యతలు, నియమ నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో రూట్ ఆఫీసర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ నల్ల కలెక్షన్లపై ఇంటింటి సర్వే

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్
- ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా అధికారులతో సమావేశం





నవతెలంగాణ - వనపర్తి

మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. జిల్లాలో ఎన్ని కుటుంబాలకు మిషన్ భగీరథ నీళ్ళు వస్తున్నాయని, ఎంత మోతాదులో వస్తున్నాయి, ఇంకా నల్ల కనెక్షన్లు రాని కుటుంబాలు ఎన్ని ఉన్నాయనే వివరాలను తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వే చేయాల్సిందిగా ఆదేశించిందన్నారు. ఇదే కార్యక్రమము పై శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు.ఇప్పటికే శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మొబైల్ అప్లికేషన్ చేసే విధానం గురించి వివరించారు.ఈ మొబైల్ అప్లికేషన్ సర్వే కోసం జిల్లాలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లకు సంబంధించి ప్రస్తుత పరిస్థితి తెలుసుకోవడానికి మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే పక్కాగా చేయాలన్నారు. సర్వేలో ప్రతి గ్రామం లేదా మున్సిపాలిటీ లో ఎన్ని ఇళ్లకు మిషన్ భగీరథ కనెక్షన్లు ఉన్నాయి, ఎన్ని ఇళ్లకులేవు, ఉన్న కనెక్షన్లలో ఎన్ని పనిచేస్తున్నాయని అనే సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఈ సర్వే పారదర్శకంగా పూర్తి చేయాలని, మున్సిపాలిటీల్లో ఇంటింటికీ ఎక్కువ కనెక్షన్లుఉంటే ఇంట్లో సభ్యుల వివరాలను ఎంట్రీ చేయాలన్నారు. మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు, మేజర్ పంచాయతీల్లో ఎంపీడీవో, ఎంపీవోలు మానిటరింగ్ చేయా లన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీర్ మేఘా రెడ్డి,ఇంచార్జిడీఆర్డీఓ నాగేంద్ర, జిల్లా పంచాయతీ అధికారి రమణ మూర్తి, ఎంపీడిఓ లు, ఎంపీవోలు, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు, సీసీ లు, తదితరులు పాల్గొన్నారు.

సూపర్వైజర్‌ను మార్చాలని జేసీకి వినతి



వనపర్తి : జిల్లా కలెక్టర్ ఆఫీసులో పనిచేస్తున్న స్వీపర్లు, సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలని, పనుల్లో వేధిస్తున్న సూపర్వైజర్ ను వెంటనే మార్చాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) నగేష్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. జెసికి విన్నవించిన వినతిపత్రంలో జిల్లా కలెక్టర్ ఆఫీసులో పనిచేస్తున్న స్వీపర్లు, సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. సూపర్వైజర్ వేధింపులు ఎక్కువ అయ్యాయని , మానసికంగా సూపర్వైజర్ వేధిస్తున్నారని, మహిళ లని కూడా చూడకుండా రహస్యంగా ఫోటోలు తీయడం, మాటలు రికార్డు చేసి బెదిరించడం, చీటికి మాటికి వేతనాలు కట్ చేయడం, తొలగిస్తానని బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నాడని వివరించారు. కాబట్టి సూపర్వైజర్ ను తొలగించి కొత్త సూపర్వైజర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని, కేవలం 10,700 మాత్రమే వస్తున్నాయని అందులో పిఎఫ్, ఈఎస్ఐ కటింగ్ పోనూ రూ.9,000 వస్తున్నాయని కుటుంబాల పోషణ కష్టంగా ఉందని, వేతనాలు పెంచాలని అందులో పేర్కొన్నారు. ఏజెన్సీ ఎంత మందితో పని చేయించాలని ఉందో దాని వివరాలను ఇవ్వాలన్నారు. గతంలో పది మంది స్వీపర్లు ఉండి పని చేసేవారన్నారు. సూపర్వైజర్ వేధింపులు తాలలేక ఇద్దరు వ్యక్తులు పని బంద చేసుకున్నారని తెలిపారు. స్వీపర్లు నేడు ఎనిమిది మంది మాత్రమే పని చేస్తున్నారని, ఆ ఇద్దరి వేతనాలు ఎక్కడ పోతున్నాయని అందులో ప్రశ్నించారు. పని భారం పెరిగిందని, వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు , ఎన్. రాములు ఫెడరేషన్ నాయకులు కార్మికులు ఉన్నారు.

గ్రామాల్లో కాంగ్రెస్.. పట్టణంలో కమలం

- ఆత్మకూరు మండలం ఓట్ల విశ్లేషణ

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామాలు, పట్టణాలలో పార్లమెంటు ఎన్నికల్లో ఓట్ల పరిశీలన పరిశీలిస్తే ప్రధానంగా చెయ్యి, కమలం గుర్తులకు మధ్య ఓట్ల ప్రభావం స్పష్టంగా కనిపించింది. కావున ప్రధానంగా కాంగ్రెస్, కమలం గుర్తుల ఓట్ల పరిశీలనతః విధంగా ఉన్నది. మూలమల్ల కమలం 767 కాంగ్రెస్ 649 ఆదిక్యం కమలం.118, కానాపురం, కమలం 291, కాంగ్రెస్ 513 ,కాంగ్రెస్ ఆధిక్యం 291, జూరాల, బీజేపీకి 555, కాంగ్రెస్ 654, కాంగ్రెస్ ఆధిక్యం 99, గుంటిపల్లి బీజేపీ 358, కాంగ్రెస్ 381, ఆధిక్యం కాంగ్రెస్ 23, మోట్లంపల్లి, బిజెపి 296, కాంగ్రెస్ 658, ఆధిక్యం కాంగ్రెస్ 954, ఆరేపల్లి, బీజేపీ 664, కాంగ్రెస్ 549, ఆధిక్యం బిజెపి 115, కత్తెపల్లి బీజేపీ 364, కాంగ్రెస్ 415, ఆధిక్యం 51 కాంగ్రెస్, తూంపల్లి ,బీజేపీ 119, కాంగ్రెస్ 298, ఆధిక్యం 179 కాంగ్రెస్, వీర రాఘవపురం బీజేపీ 77, కాంగ్రెస్ 129 ఆధిక్యం వచ్చింది. కాంగ్రెస్ 77, రేచింతల బీజేపీ 324, కాంగ్రెస్ 559, ఆధిక్యం 235 కాంగ్రెస్, తిప్పడంపల్లి, బీజేపీ 783 కాంగ్రెస్ 734 ఆధిక్యం. వచ్చింది. బీజేపీ 49, బాలకిష్టాపురం బీజేపీ 304, కాంగ్రెస్ 534 ఆధిక్యం. కాంగ్రెస్ 135, పిన్నెం చెర్ల బిజెపి 357 ,కాంగ్రెస్ 473 ఆదిక్యం కాంగ్రెస్ 675, దేవరపల్లి ,బిజెపి 357 ,కాంగ్రెస్ 473, ఆదిక్యం కాంగ్రెస్ 116,,ఆత్మకూరు పట్టణంలో పిఎస్ నెంబర్ 27 ,ప్రభుత్వ జూనియర్ కళాశాల బీజేపీ 257, కాంగ్రెస్ 375, ఆధిక్యం వచ్చింది.అదేవిధంగా బీజేపీ 82, పిఎస్ నెంబర్ 208, జెడ్పిహెచ్ఎస్ బాలికలు, బీజేపీ624 కాంగ్రెస్ 215 అధిక్యం సాధించారు. 49 బీజేపీ, పిఎస్ నెంబర్ 209 హరిజనవాడ బీజేపీ 454 కాంగ్రెస్ 150 ఆధిక్యం వచ్చిందని తెలిపారు.బీజేపీ 304, , పిఎస్ నెంబర్ 210 ,బీజేపీ 240, కాంగ్రెస్ 203, ఆధిక్యం బీజేపీ 37, పిఎస్ నెంబర్ 211, బీజేపీ 267 ,కాంగ్రెస్ 205, ఉన్న ఆధిక్యం బీజేపీ 57, పిఎస్ నెంబర్ 212 ,బీజేపీ 251 ,కాంగ్రెస్ 183, ఆధిక్యం బీజేపీ 68, పిఎస్ నెంబర్ 213, బీజేపీ 334, కాంగ్రెస్ 275, ఆధిక్యం బీజేపీ 59, పిఎస్ నెంబర్ 214 ఉర్దూ మీడియం, బిజెపి 227 ,కాంగ్రెస్ 213, ఆధిక్యం బీజేపీ 14, పిఎస్ నెంబర్ 215 బీజేపీ 364, కాంగ్రెస్ 285, ఆధిక్యం బీజేపీ 79, పిఎస్ నెంబర్ 216 బీజేపీ 205, కాంగ్రెస్ 182, ఆధిక్యం బీజేపీ 23, పిఎస్ నంబర్ 217 ,హరిజనవాడ స్కూల్, బీజేపీ 220 కాంగ్రెస్ 339 ,

బీజేపీ పై కాంగ్రెస్ మొత్తం పైనసాధించారు

మహిళకు ఆలయంలో ఉపాధి

- స్వచ్ఛందంగా వేతనం అందజేత
- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ దేవాలయ అభివృద్ధిలో భాగంగా తన వంతు సహాయ సహకారాలు అందించాలని సదుద్దేశంతో ఆలయాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామానికి కొంకలి మానసకు ఉపాధి కల్పించి, ప్రతినెల గౌరవ వేతనం స్వచ్ఛందంగా రూ.3016/- గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయసహకారాలు అందించడంలో ముందు ఉంటానని..ఆలయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కావలి జంగయ్య, సంగప్ప గౌడ్, దొంతు శ్రీను, మఠం ఉమాదేవి, అంజనమ్మ, మ్యాకల శివకుమార్, అర్చకులు బద్రీనాథ్, శరత్ చంద్ర, కుమ్మరి కృష్ణయ్య, మల్లయ్య, కిరణ్, జగదీష్ గౌడ్, ఆలకుంట శంకర్, రాజు గౌడ్, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌కు గేదె మృతి...

నవతెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన పోనుగోటి నవీన్ రావు చెందిన గేదె కు శుక్రవారం తన వ్యవసాయ ప్రమాద వశాత్తు విద్యుత్ వైరు తగిలి మృతి చెందింది. తన వ్యవసాయ పొలంలో తన పశువులతో పాటు మేస్తుండగా సమీపంలోని స్తంభం వద్ద ఏర్పాటు చేసిన బిర్రువైరు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారుగా రూ . 1.50 లక్షలు ఉంటు ందని బాధితుడు నవీన్ వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | జూన్ 08, 2024 | www.navatelangana.com



శ్రీ మదన గోపాల స్వామిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో ఉన్న పురాతనమైన శ్రీ మదన గోపాలస్వామి ఆలయాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ సీతారామారావు సతిస మేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీరు గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయమంతా సందర్శించిన అడిషనల్ కలెక్టర్ అద్భుతమైన శిల్ప సౌందర్యం ఉన్నదన్నారు. పక్కనే ఉన్న శివాలయాన్ని కూడా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి మాట్లాడుతూ ఆలయ విశిష్టతను, గ్రామ ఆవశ్యకతను ఆయన అడిషనల్ కలెక్టర్‌కు తెలిపారు. తమ గ్రామాన్ని పర్యటక కేంద్రంగా మార్చాలని ఆయన అడిషనల్ కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ పరంధామారెడ్డి, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి పాఠశాల యాజమాన్యం అభినందన



నవతెలంగాణ-అచ్చంపేట

అచ్చంపేట పట్టణంలోని ఎంఎస్ఎన్ స్కూల్‌లో చదువుతున్న నల్లమల విద్యార్థిని రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించారు. జూన్ 5, 6 తేదీల్లో హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో 10వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఎంఎస్ఎన్ స్కూల్ విద్యార్థి ఆర్.శివరామకృష్ణ అండర్-10 విభాగంలో 80 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించి రికార్డు నెలకొల్పాడు. పాఠశాల చైర్మన్ సీఎం. రెడ్డి శుక్రవారం విద్యార్థిని అభినందించారు. శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సహాయ ప్రిన్సిపాల్ మన్సూర్ ఖాన్, పీఈటీలు రాజేందర్, సైదులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదాయానికి మించి ఆస్తులున్న వార్డెన్ల ఇండ్లపై దాడులు చేయాలి

- గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్

నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ల స్థిర, చరాస్తులపైన, ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించిన అవినీతి ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ల ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేసి విచారణ చేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ ప్రకటనలో డిమాండ్ చేశారు. మరో వారం రోజుల్లో ప్రభుత్వ హాస్టల్ ప్రారంభమవుతాయి. హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్య పరిమితంగా ఉంటే ఆన్‌లైన్‌లో అధికంగా చూపిస్తూ ప్రభుత్వ సొమ్మును దోచుకుంటున్నారని, ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రతి ఏడాది తన ఆస్తుల వివరాలను తనపై అధికారికి, కలెక్టర్ నివేదిక ఇవ్వాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఉన్నత అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమలు కావడం లేదన్నారు. హాస్టల్‌లో పనితీరుపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కనిపించకపోవడంతో వార్డెన్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఆదాయానికి మించి ఆస్తులు ఉన్న ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ల వివరాలను సేకరించి ఇన్‌కంటాక్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో 10 ఆశ్రమ పాఠశాలలు, గిరిజన సంక్షేమ హాస్టళ్లు 8 ఉన్నాయి. అదేవిధంగా బీసీ సంక్షేమ హాస్టల్ 4 వసతి గృహాలున్నాయి. రెండు కాలేజీ హాస్టళ్లున్నాయి. ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టళ్లు 10 ఉన్నాయి. పేద విద్యార్థులు ఇంటికాడ ఆర్థిక పరిస్థితులు బాగాలేక హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నారన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారంగా భోజనం పెట్టకుండా ఇష్టానుసారంగా నాసిరకమైన భోజనం పెడుతూ ప్రభుత్వ సొమ్ముకు దోచుకుంటున్నారని ఆరోపించారు. త్వరలోనే అక్రమ ఆస్తులు ఉన్న వార్డెన్‌లను గుర్తించి కలెక్టరుకు, ఇన్‌కంటాక్స్ ఆఫీసర్లకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలు ప్రభుత్వ హాస్టళ్ల ప్రారంభ దశలోనే ప్రభుత్వం ఇలాంటి కఠినమైన చర్యలు తీసుకుంటే అవినీతికి పాల్పడకుండా అధికారులు విద్యార్థులకు మెనుప్రకారంగా భోజనం పెడతారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

ట్రాక్టర్ ఢీకొని.. మేకల కాపరి మృతి



నవతెలంగాణ-బల్మూరు

ట్రాక్టర్ డీ కొట్టడంతో మేకల కాస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని మైలారంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యులు, ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం మైలారం గ్రామానికి చెందిన కటికర్ల చంద్రయ్య(40) అనే వ్యక్తి గ్రామ సమీపాన మేకలు మేపుతున్న సమయంలో, మండలంలోని అంబగిరి గ్రామానికి చెందిన సైదులు ట్రాక్టర్‌తో అచ్చంపేటకు వెళ్తునట్లు తెలిపారు. స్పీడ్‌గా వెళ్తూ అదుపు తప్పడంతో పక్కనే ఉన్న మృతుడు చంద్రయ్యకు ఢీకొట్టడంతో ట్రాక్టర్ రోడ్డుపక్క గోతిలో పడగా చంద్రయ్య అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. ఇది చూసిన చుట్టుపక్కల మేకల కాపరులు వెంటనే వచ్చి చూసేసరికి అప్పటికే చెందినట్లు తెలుసుకొని కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతుని భార్య అలివేల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు ఏర్పాట్లు

నవతెలంగాణ-బిజినేపల్లి

టీజీపీఎస్సీ నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండలం పరిధిలోని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించే ఈ పరీక్షకు అభ్యర్థులను 10గంటల తర్వాత పరీక్ష హాల్‌లోకి పంపుటకు అనుమతి లేదని తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు మీ హాల్ టికెట్‌తో పాటు ఏదేని ఒక ఒరిజినల్ ఐడీ ప్రూఫ్(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు మొదలగున్నవి)ను తీసుకురావాలి. పరీక్ష రాయడానికి బ్లాక్ అండ్ బ్లూ బాల్‌పెన్ మాత్రమే తెచ్చుకోవాలి. పరీక్ష హాల్‌లోకి సెల్ ఫోన్స్, బ్లూటూత్, స్మార్ట్ వాచెస్, కాల్క్యులేటర్స్, లాగ్ బుక్స్, మెహందీ, రింగ్స్, చైన్స్ ఇతరత్ర ఎలక్ట్రానిక్ డివైసెస్, గాడ్ బెల్టు మొదలైన వాటికి అనుమతి లేదు. షూస్ వేసుకొని పరీక్షకు రాకూడదు. మీ హాల్ టికెట్ మీద మీరు మూడు నెలలలోపు దిగిన పాస్ ఫోటో సైజు ఫోటోను స్టిక్ చేసుకొని రాగలరని తెలిపారు.

బీఆర్ఎస్ చేతగాని తనం వల్లే..

నవతెలంగాణ-వంగూరు

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ చేతగానితనం వల్లే బీజేపీకి అమ్ముడుపోయి 39శాతం ఓట్ బ్యాంకు ఉన్న బీఆర్ఎస్ 15శాతం పడిపోయిందని కాంగ్రెస్ మండల నాయకులు పులిజాల కృష్ణారెడ్డి శుక్రవారం ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో 458 కాంగ్రెస్ పార్టీ మెజారిటీ వచ్చాయి. పార్లమెంట్ ఎన్నికలలో 955 ఓట్లు మెజారిటీ వచ్చాయి. కొండారెడ్డిపల్లిలో అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి 650 ఓట్లు వస్తే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు 195 ఓట్లు ఎందుకు వచ్చాయని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయి 230 ఓట్లు బీజేపీకి వచ్చేవిధంగా చేసారన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ ఓట్లను పెంచుకుంది. మీ చేతకాని తనం వలన బీజేపీకి మళ్లించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. సీఎంపై కుట్రతో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి మళ్లించి 13 శాతం ఉన్న బీజేపీ ఓట్లను 33శాతంకు పెంచేలా చేసింది మీరు కదా అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పనిచేస్తారని బీఆర్ఎస్ నాయకులు అమ్ముడుపోయే మనస్తత్వం కాదా అని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

చెంచుగూడెంలో జయశంకర్ బడిబాట

నవతెలంగాణ-బల్మూరు



మండల పరిధిలోని చెంచుగూడెం ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడి రెడ్డి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆశ్రమం పాఠశాలలో మూడు నుండి పదో తరగతి వరకు చదివే గిరిజన విద్యార్థులకు వసతి కల్పిస్తున్నామన్నారు. ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చెప్పేందుకు అన్ని వసతులు ఉన్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. పాఠశాలలో సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి ఎక్కడ దూరానికి పంపించి ఆర్థిక భారాలు భరించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డీటీడీఓ కమలాకర్ రెడ్డి, డిప్యూటీ డీఈఓ శంకర్, ఏసీఎంఓ తిరుపతయ్య, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగస్వామి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.


ఆన్‌లైన్‌లో మారని.. అధికారుల ఫోన్ నెంబర్లు, పేర్లు

- జిల్లా అధికారుల ఫోన్ నెంబర్ల కోసం ప్రజలు వెతుకులాట

నవతెలంగాణ-అచ్చంపేట

పాలన విధాన్ని ప్రజలకు చేరువ తీసుకురావడానికి నూతన జిల్లాలు రెవె న్యూ డివిజన్ కేంద్రాలు మండలాలు గ్రామపంచాయతీలు ఏర్పాటు అయ్యాయి. నాగర్‌కర్నూలు జిల్లా అధికారులు పేర్లు, ఫోన్ నెంబర్ల కోసం ఆన్‌లైన్‌లో వింత వెతికిన లభించడం లేదు. పాత అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లు మాత్రమే ఉన్నాయి. నూతన జిల్లాల అధికారుల ఫోన్ నెంబర్లు ఆన్‌లైన్‌లో పెట్టవలసిన అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారు. దీంతో జిల్లా అధికారుల ఫోన్ నెంబర్ల కోసం వివిధ గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

బీఆర్ఎస్ ప్రభు త్వం నూతనంగా ఏర్పడిన తర్వాత సెకండ్ విడత అధికారంలోకి రావడంతో



Name:	హన్మంత్(FAC)
Designation:	జిల్లా అధికారి(YAT&C)పెట్మా
Mobile No:	9441902861
Address:	నాగర్‌కర్నూల్
Name:	వెంకటలక్ష్మి
Designation:	జిల్లా సంక్షేమ అధికారి
Mobile No:	7386971490
Address:	నాగర్‌కర్నూల్
Name:	యర్ర స్వామి
Designation:	జిల్లా రవాణా అధికారి
Mobile No:	9705188449
Address:	నాగర్‌కర్నూల్
Name:	జి.భాస్కర్
Designation:	జిల్లా R&B అధికారి
Mobile No:	9440818149

కొత్త మండలాలు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసింది. ఆ సందర్భంగా ఆన్‌లైన్‌లో జిల్లా అధికారుల ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయింది.

కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా పార్లమెంటు ఎన్నికలు ఫలితాలు కూడా వచ్చాయి. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా గతంలో అశోక్ విధులు నిర్వహించాడు. ప్రస్తుతం ఇంకా అతని పేరు ఆన్‌లైన్‌లో ఉంది. జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నిర్వహించారు. ప్రస్తుతం అతని పేరే ఉంది.

ఇలా జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్, జిల్లా రవాణాశాఖ అధికారి, ఐటీడీఏపీఓ, జిల్లా స్త్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి, జిల్లా ఆడిట్ అధికారి ఇలా దాదాపు అన్ని శాఖల అధికారులు మారినప్పటికీ వాళ్ల పేర్లు ఫోన్ నెంబర్లు మాత్రమే ఆన్‌లైన్‌లో ఉన్నాయి. అధికారులు స్పందించి సవరణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.



భూ పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

పేద ప్రజలు ఇండ్ల స్థలాల సమస్యలపై తీవ్రంగా బాధపడుతున్నారని వారి కొరకు ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా శిక్షణ తరగతులు మండల పరిధిలోని సింగోటంలో మూడవరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ఎన్నికల ప్రచారంలో భాగంగా గుడిసెలు ఉన్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇస్తామని హామీని ఇచ్చారని, దానిని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో దేవదాయ భూములు, అసైన్మెంట్ భూములు వేలాది ఎకరాలు ఉన్నాయని, వాటిని పేద ప్రజలకు పంచాలన్నారు. గతంలో సీపీఐ(ఎం) నాయకత్వంలో జిల్లాలో అనేక ప్రాంతాలలో గుడిసెలు వేశారని, ఈ సందర్భంగా కేసులు అయ్యాయని, వాటిని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాపాలన నిర్వహిస్తామన్న రేవంత్‌రెడ్డి పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, పోడు భూములకు పట్టాలిచ్చి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, కె.గీత, దేశానాయక్, ఆంజనేయులు, మండల కార్యదర్శి బి.శివవర్మ, తారాసింగ్, సలీం, జల్లాపురం సురేందర్, సంజీవ్, కార్తీక్, జిల్లా కమిటీ సభ్యులు ఈశ్వర్, దశరథం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలోగా ఏకరూప దుస్తులు అందించాలి

- డీపీఎం వెంకటేష్)
- ఏకరూప దుస్తుల పంపిణీ

నవతెలంగాణ- తెలకపల్లి

ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి విద్యార్థుల యొక్క ఏకరూప దుస్తులను ఆయా పాఠశాలకు తప్పనిసరిగా అందించాలని మండల మహిళా సంఘాల సభ్యులకు డీపీఎం వెంకటేష్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం నందు 10 పాఠశాలలకు సంబంధించిన 468 విద్యార్థుల యొక్క ఏకరూప దుస్తులను మండల విద్యాధికారి ఎస్.చంద్రుడు చేతుల మీదుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ ఏకరూప దుస్తులను


తెలకపల్లిలో..


ఉప్పునుంతలలో..

విద్యా సంవత్సరం పాఠశాలలు పునః ప్రారంభమయ్యే రోజున విద్యార్థులకు అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మహిళా సమాఖ్య ఏపీఎం నిరంజన్, సీసీఎస్ నిరంజన్, సుజాత, మమత మహిళా సంఘాల సభ్యులు భాగ్యలక్ష్మి, విజయ, ప్రసన్న, లిఖిత ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పునుంతల : నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు మొదటగా 8 పాఠశాలలకు శుక్రవారం మండల కేంద్రంలో ఎంఈఓ ఆఫీస్ నుంచి పెద్దాపూర్, మొల్గర, కొత్త రామ్‌నగర్, పిరట్వానిపల్లి,


బిజినపల్లిలో..

రాయిచెడు, గట్టుకడిపల్లి, పూర్య నాయక్ తండ, సీబీ తండా గ్రామాలలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ రామారావు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో డీపీఎం శ్రీనివాసులు, ఏపీఎం సైదులు, మండలలోని ప్రధానోపాధ్యాయులు, మహిళా శక్తి కుట్టు కేంద్రం మహిళా సభ్యులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని నూతన విద్యా సంవత్సర విద్యార్థులకు ఏకరూప దుస్తులు మొదటగా వెలుగొండ, మంగనూరు, గౌరారం, శ్రీవాణి విద్యాలయం వట్టెం, రూపుల తండా, వైయస్ కాలనీ గౌరారం పాఠశాలలో దుస్తుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా డీపీఎం అనురాదాదేవి, మండల ఏపిఎం రజిత, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు మహిళా శక్తి కుట్టు కేంద్రం మహిళలు పాల్గొన్నారు.

విత్తనాల కొనుగోళ్లపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గంగారంలో రైతువేదికలో రైతులకు వానాకాలం (2024-25)లో విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. విత్తనాలు కొనే రైతులు విత్తనాల ప్యాకెట్ మీద డేట్ ఆఫ్ ప్యాకింగ్, డేట్ ఆఫ్ టెస్టింగ్ డేట్ ఆఫ్ ఎక్స్‌పైర్ చూసుకొని విత్తనాలు కొనాలని, జీఈఏసీ అప్రూవల్ చూసుకోవాలని గంగారం క్లస్టర్ ఏఈఓ ఫరీద్ చెప్పారు. లూజు విత్తనాలను ఎవ్వరు కూడా కొనకూడదని ఎవరైనా గ్రామంలో లూజు విత్తనాలు అమ్మితే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వరికొయ్యలను రైతులవ్వరు కూడా కాల్చకూడదని, దీని వలన పర్యావరణ కాలుష్యంతో పాటు నెలలోని పోషకాలు మొక్కలకు అందవన్నారు. వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు సత్యనారాయణ మట్టి పరీక్షల గురించి క్లుప్తంగా వివరించారు. గంగారంలో 100 మట్టి పరీక్షలు సేకరిచామని, వాటి ఫలితాలు వచ్చేవారంలో ఇస్తామన్నారు. వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త చరణ్ తేజ గంగారం గ్రామం దత్తత గ్రామం కాబట్టి రైతులకి మొక్కజొన్న, జొన్న, వరి విత్తనాలను గంగారం గ్రామానికి ఒక రైతుకి ఉచితంగా ఇస్తామన్నారు. వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త భానుశ్రీ ఉద్యాన పంటలు, కూరగాయల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

జిల్లాలో అమలులోకి వచ్చిన గృహ జ్యోతి పథకం..!

- విద్యుత్ శాఖపై ప్రతినెల 10కోట్ల భారం

నవతెలంగాణ -కల్వకుర్తి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గృహజ్యోతి పథకం అమలులోకి వచ్చింది. కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరోగ్యారెంటీ పథకాలలో గృహజ్యోతి పథకం ఒకటి రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం అమలు అయినప్పటికీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మాత్రం అమలు కాలేదు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నోటి ఫికేషన్ జిల్లాలో ఉండడం వల్ల ఈ పథకాన్ని అమలు చేయలేదు. పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 5వ తేదీతో ముగిసిపోయింది. దీంతో 6వ తేదీ నుంచి జిల్లాలో గృహజ్యోతి పథకాన్ని విద్యుత్ శాఖ అధికారులు అమల్లోకి తీసుకొచ్చారు. జిల్లాలో శుక్రవారం గృహ వినియోగదారులకు జీరో బిల్లులు జారీ చేశారు. 200 యూనిట్ల కంటే తక్కువ వచ్చిన వినియోగదారులకు జీరో బిల్లులు జారీ చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

ఈ పథకం అమలు వల్ల ప్రతినెల ఉమ్మడి జిల్లాలో సంస్థపై దాదాపు రూ.10 కోట్ల భారం పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు అంచనా



వేశారు. 200లోపు యూనిట్లు వచ్చిన వినియోగదారులకు జీరో బిల్లులు రావడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రతినెల 10వ తేదీలోపు గృహజ్యోతి పథకంలో భాగంగా విద్యుత్ శాఖ సిబ్బం ది జీరో బిల్లులు జారీ చేయనున్నారు. గత ప్రభుత్వం విద్యుత్ సంస్థలను దాదాపు రూ.85వేల కోట్ల అప్పులలోకి నెట్టేసింది. ఈ నేపథ్యంలో గృహజ్యోతి పథకం వల్ల విద్యుత్ సంస్థలపై మరింత భారం పడనుంది.

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా గృహజ్యోతి పథకాన్ని అమలు చేసి తీరుతామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.



Units: 119	Days:35
Avg Month Units:	106
Recorded MD:	1.01
Energy Charges:	413.00
Fixed Charges:	10.10
Cust Charges :	90.00
Electrici Duty:	7.14
Interest on ED:	0.00
Surcharges :	0.00
Interest on CD:	0.00
FSA/FCA Charges	0.00
Loss/Gain :	-0.24
Bill Amount :	520.00
GJS Subsidy :	-520.00
Net Amount :	0.00
Arrears:-	
As On 31-03-24:	0.00
After 01-04-24:	0.00
Total Due :	0.00

ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన కుమ్మరి నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇట్టి విషయాన్ని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి మంత్రి కృష్ణారావుకు వివరాలు తెలుపగా మంత్రి స్పందించి మెరుగైన చికిత్స నిమిత్తం ఎల్‌ఓసీ కింద రూ.2లక్షల 50వేలు చెక్కునీ మంజూరు చేయించినారు. వారి ఆదేశాల మేరకు మరికల్ మాజీ వార్డు సభ్యులు కొల్లే ఈశ్వర్ హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల 50వేల చెక్కును అందజేశారు.

ఆపద సమయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాకం అశోక్ పాల్గొన్నారు.



పతకాలను సాధించిన క్రీడాకారులకు అభినందన



నవతెలంగాణ కందనూలు

ఈనెల 6, 7 తేదీలలో హనుమకొండ జిల్లాలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పురుషుల, మహిళల యూత్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెట్స్ 6 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్, 3 బ్రాంజ్ మెడల్స్‌తో మొత్తం 12 పతకాలను సాధించి రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో నిలిచారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, డాక్టర్ సోలపోగుల స్వాములు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్రస్థాయి పతకాలు సాధించిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు స్టాన్లీ జోన్స్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి, జిల్లా కార్యవర్గం అభినందించారని వారు తెలిపారు. పతకాలు సాధించిన వారు మోహితచోదేరీ 10,000 మీటర్లు బంగారు పతకం, 5,000 మీటర్స్ బంగారం పతకం, కాట్రవత్ శ్రీను 1,500మీటర్స్ పరువు పందెంలో బంగారు పతకం, బొంతు భాగ్యలక్ష్మి 800 మీటర్స్ పరుగు పందెంలో బంగారు పతకం, పి.మదవి లాంగ్ జంప్‌లో బంగారు పతకం, చుక్క శైలజ 100 మీటర్స్ పరుగు పందెంలో బంగారు పతకం, కొడవత్ స్వప్న 1,000 మీటర్స్ పరుగు పందెంలో వెండి, 3,000 మీటర్స్ పరుగు పందెంలో వెండి పతకం, గడం రాజేశ్వరి 5,000 మీటర్స్ పరుగు పందెంలో కాంస్య పతకం, రామావత్ శివరామకృష్ణ 80 మీటర్స్ పరుగులో వెండి పతకం, నందిని 80 మీటర్స్ పరుగు పందెంలో లాంస్య పతకం, కీర్తన 1,000 మీటర్స్ పరుగు పందెంలో కాంస్య పతకం సాధించారని తెలిపారు. కోచ్‌లు పరుశురాముడు, సుబ్బారావు, సురేష్, మల్లేష్‌లను అభినందనలు తెలిపారు.

నకిలీ విత్తనాలు అమ్మితే యజమానులపై కేసులు

- ఇంటర్నల్ స్క్వాడ్ నాగర్‌కర్నూల్ ఏడిఏ రమేష్‌బాబు


నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

వానాకాలం సీజన్‌లో రైతులకు నకిలీ విత్తనాలు కానీ, ఎరువులు కానీ, రసాయన మందులు కానీ, ఎక్స్పైర్ అయిన డేటు మందులను అమ్మిన యజమానులపై పీడీఎఫ్ కేసులు నమోదు చేస్తామని నాగర్‌కర్నూల్ వీడీఏ రమేష్ బాబు ఫర్టిలైజర్ షాప్‌లో యజమానులను హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ విత్తనాలు, ఎరువులు, రసాయన మందుల షాపులను ఇంటర్నల్ స్క్వాడ్‌లో భాగంగా నాగర్ కర్నూల్ ఏడీఏ రమేష్ బాబు, తెలకపల్లి వ్యవసాయ అధికారి సందీప్ రెడ్డి పెద్దకొత్తపల్లిలోని అరుణోదయ ఫర్టిలైజర్స్, శ్రీ లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్స్, బాలాజీ ట్రేడర్స్, మన గ్రోమోర్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు అమ్మకంపై రికార్డులు మెయింటెనెన్స్, వ్యాలిడిటీ ఉన్న విత్తనాలు, ఎరువులు అమ్ముతున్నారా లేదా అని యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ వ్యాలిడిటీ లేని ఎరువులు, విత్తనాలు అమ్మిన, బిల్లులు ఇవ్వకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీరామ్, ఏఈఓ ముజీబ్, డీలర్లు ఉన్నారు.

బిజినేపల్లి : మండలంలో విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలు జిల్లా నుంచి ఇంటర్నల్ స్క్వాడ్ నియామకం చేశారు. నియామకంలో భాగంగా పూర్ణచంద్రారెడ్డి సహాయ వ్యవసాయ సంచాలకులు, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నాగర్‌కర్నూల్ నుండి బిజినపల్లి మండలం కేంద్రంలో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా వివిధ దుకాణాలు శ్రీ గౌతమి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్, భాగ్యలక్ష్మి ఏజెన్సీస్, శ్రీ సాయి ట్రేడర్స్, ధనలక్ష్మి ట్రేడర్స్, సంపత్ ట్రేడర్స్, ఆగ్రో రైతు సేవా కేంద్రం, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, హోం సాయి ట్రేడర్స్, యంగ్ ఫార్మర్స్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ, అడిషనల్ రైతు సేవా కేంద్రం బిజినపల్లి విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక షాపులలో తనిఖీలు నిర్వహించారు. డీలర్ షాపులో ధరల పట్టికను స్టాక్ రిపోర్టు లను స్టాక్ రిజిస్టర్‌లను నిల్వ ఉన్న స్టాక్‌లను పరిశీలించారు. డీలర్లు నిలువలు తెచ్చుకునేటప్పుడు ఆథరైజ్డ్ సోర్స్ నుంచి తెచ్చుకోవాలని తెలిపారు. ఎమ్మార్పీ ధర కంటే ఎవరైనా అధికంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నీతి రెడ్డి ఉన్నారు.

వంగూరు : మండలంలో నకిలి విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే అమ్మిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి తెలిపా


వంగూరులో..


పెద్దకొత్తపల్లిలో..

రు. శుక్రవారం మండలంలోని పోల్కంపల్లిలో విత్తనాలు విక్రయించే షాపులపై నిఘా ఉంచి ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. సీడ్స్ విక్రయించేవారు లైసెన్స్ ఇతరేతర సంబంధించిన పేపర్లు ఏవి లేకున్నా సహించేదిలేదని, రైతుల పట్ల మోసం చేసినట్లు తేలితే సీజ్ చేయడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. రైతులకు రసీదులు కూడా ఇవ్వడం లేదని అట్లాంటి వారి పై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సీడ్స్ ఫెస్టిసైడ్స్ కానీ అమ్మినట్లయితే ప్రతిదీ రైతు కు రసీదు ఇవ్వకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.


బిజినపల్లిలో..

మండలంలో భారీ వర్షం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. వర్షం కురవడంతో గ్రామాలలో మురికి కాలువలు, వాగులు పొంగి పొర్లాయి. చిన్న పొర్ల గ్రామంలో వాన దంచి కొట్టడంతో మూడో వార్డులో ఇంట్ల మధ్యన వర్షపు నీరు చేరి చెరువు మాదిరిగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని ప్రాంత ప్రజలు పేర్కొన్నారు మూడవ వార్డ్ లో లోతట్టు ప్రాంతం మాదిరిగా ఉండడంతో వర్షాకాలంలో దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ఎక్కడెక్కడ వర్షపునీలు ఆగుతాయో అక్కడ మొరం వేయించి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులు గ్రామస్తులు కోరుతున్నారు

జాజాపూర్‌లో 'బడిబాట'



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండలంలోని జాజాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం శుక్రవారం జాజాపురంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభు త్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అన్ని సౌకర్యాలు కలిగినటువంటి నోట్ బుక్స్, టెక్ట్స్ బుక్స్, దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటింటికీ తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠ శాల ముద్దు అనే బడిబాట కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీజి కనకప్ప, మాధవి, మధు సూదన్ రావు,లక్ష్మణ్, భాను ప్రకాష్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- మరికల్ ఎస్ఐ-2 కృష్ణయ్య



నవతెలంగాణ - మరికల్

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు .. మరికల్ మండలంలోని జిన్నార గ్రామంలో రైతు వేదికలో మరికల్ ఏ ఎస్ ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ కళాబృందం ప్రజలకు పలు సామాజిక అంశాలపై మాటల, పాటల ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ , ఏ ఎస్ ఐ మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు కొనరాదని, వ్యవసాయ అధికారులు సూచించిన మేలు రకమైన విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. విత్తనాలు కొన్న తర్వాత రసీదులు ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే మత్తుపదార్థాలైనా గంజాయి, డ్రగ్స్, మద్యం, గుడుంబా, గుట్కాలు తదితర వాటికి దూరంగా ఉండాలని సూచించారు. వాటితో ఆరోగ్యాలు దెబ్బతిని ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాలలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని , ఈ వేసవి సెలవులను నాలెడ్జ్ పెంచుకోవడనికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుక్స్ రీడింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ కోర్సులు తదితర వాటిని నేర్చుకోని మన స్కిల్స్ డెవలప్ చేసుకోవాలని సూచించారు. వర్షాలు కురుస్తుండటంతో చిన్న పిల్లలను, యువకులపై తల్లిదండ్రులు దృష్టి ఉంచాలన్నారు. ఈత నేర్చుకోవడానికి బా వులు, చెరువులు, కుంటలు దగ్గరకు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్, గ్రామపెద్దలు, ప్రజలు, యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గడువు తీరిన విత్తనాలను విక్రయించొద్దు

- తహసీల్దార్ సునీత, ఎస్ఐ మురళి



నవతెలంగాణ - మరికల్

గడువు తీరిన విత్తనాలను విక్రయించొద్దు అని తహసీల్దార్ సునీత, ఎస్ఐ మురళీ సూచించారు. శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు.. మరికల్ మండల రైతు వేదిక ఆవరణలో వ్యవసాయ శాఖ అధికారి శివకుమార్ ఆధ్వర్యంలో విత్తన డీలర్లుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎస్ఐ మాట్లాడుతూ స్టాక్ పట్టిక, విత్తన కొనుగోలులో విత్తన అమ్మకాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, స్టాక్ రిజిస్టర్ల , గడువు తీరిన విత్తనాలను ఎవరు అమ్మ రాదని అన్నారు. డీలర్లు అమ్మిన ప్రతి దానికి ప్రతి కొనుగోలు రైతుకు రసీద్ ఇవ్వాలని, రైతులకు అవసరమైన విత్తనాలన్నిటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరిగిన తమ దృష్టికి వచ్చిన వెంటనే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. అనంతరం మరికల్ మండలం లో ఉన్న విత్తన డీలర్ల దుకాణాలను తనిఖీ నిర్వహించారు విత్తన స్టాక్ రిజిస్టర్లు, విత్తన బిల్లు బుక్కులు, విత్తనాల ప్యాకెట్లు గడువు తీరిన తేదీలను తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరశురాం, వ్యవసాయ శాఖ అధికారులు, విత్తన డీలర్లు ఆనంద్ కుమార్, బస్వరాజ్ , శరత్, నాజీర్ ,విష్ణు, జె రజు, జైపాల్ రెడ్డి, విత్తనాల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జన్మదినం



మక్తల్ : మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పీ. నరసింహ గౌడ్ జన్మదిన వేడుకలను మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహంలో బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహి ంచారు ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు కేక్ కట్ చేసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ పార్టీ నాయకులు తన జన్మదినాలు ఇంత ఘన ంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ప్రస్తుతం కష్టకాలంలో ఉందని ఈ పరిస్థితుల్లో కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి పని చేద్దామని పిలుపు నిచ్చారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌడ్ నివాసంలో తన అభిమానులు పెద్ద ఎత్తున పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ జగ్గలి రాములు, పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు , అభిమా నులు బిల్డర్ తా యప్ప , బండారి ఆనంద్ , బండారి మల్లేష్ , మోహన్ రెడ్డి , వాకిటి వెంకటేష్ ,భూత్పూర్ నరేష్ , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జుట్ల శంకర్ , చందా పురం అశోక్ కుమార్ గౌడ్ , సాధిక్ , ఎలిగండ్ల బాలప్ప, వన్నెకారి రాజు , శివారెడ్డి, నరేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి , రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అఘాయిత్యాలను అరికట్టేందుకు అవగాహన సదస్సు

- షీ టీం ఏఎస్ఐ శ్రీదేవి

నవతెలంగాణ - నారాయణపేట

మహిళలు,చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా కేంద్రంలోని వైదిక పాఠశాలలో సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పొక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీదేవీ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని, బాల్య వివాహలను ప్రోత్సహించరాదని అలాంటి వారు ఎవరైనా ఉంటే షీ టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మాధ్య మాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి





వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారా యణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ, భద్రతకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని అన్నారు. ఎలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్8712670398కి ఫిర్యాదు చేయవచ్చన్నారు. మంచిగా చదువుకొని భవిష్యత్‌ను తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీసు శాఖ తరఫునే కాకుండా ఇతర శాఖల ఆధ్వర్యంలో ఇకపై నిత్యం ఇలాంటి అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు , ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీమ్ పోలీసులు శ్రీదేవి, బాల్‌రాజ్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృగశిర కార్తె.. ఇవి తింటే గుండె జబ్బులు దూరం..!



గట్టు : రోహిణీ కార్తెలో రోళ్లు పగిలే ఎండల తర్వాత వచ్చే మృగశిర కార్తెకు ఎంతో ప్రాధాన్యం ఉంది. అసలు ఈ కార్తెలు అంటే ఏమిటి? ఇవి ఎలా ఏర్పడతాయి? ముఖ్యంగా మృగశిర కార్తెకు ఎందుకంత ప్రాధాన్యత తదితర విషయాలు ఇలా ఉన్నాయి.. భారతీయ జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. మనకు మొత్తం 27 నక్షత్రాలు ఉన్నాయి. సూర్యుడు ఒక్కో నక్షత్రంలోకి ప్రవేశించే దానిని బట్టి ఆ నక్షత్రం పేరుతో కార్తెలు ఏర్పడతాయి. మృగశిర కార్తె ప్రత్యేకతమృగశిర కార్తె మొదటి రోజును దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మృగశిర, మృగం, మిరుగు, మిర్గం అనే పేర్లతో పిలుస్తారు. మృగశిర కార్తె ప్రారంభంతో వేసవి తీవ్రత తగ్గుముఖం పట్టి తొలకరి జల్లులు ప్రారంభమవుతాయి. నైరుతి రుతు పవనాల ఆగమనం కూడా ప్రారంభమవుతుంది. ఏరువాక ప్రారంభంమైంది. ప్రధానంగా వ్యవసాయ ఆధారిత దేశం. దేశంలో పలు ప్రాంతాలలో నైరుతి రుతుపవనాల ద్వారానే ఏడాది మొత్తం వచ్చే వర్షంలో 70 శాతం వర్షపాతం కురుస్తుంది. రైతన్నలు మృగశిర కార్తె రాగానే వ్యవసాయ పనులు మొదలు పెట్టి ఏరువాక పున్నమి రాగానే దుక్కి దున్ని నాట్లు వేయడం ప్రారంభిస్తారు. ఇలా దేశవ్యాప్తంగా పంటలు పండటానికి అవసరమైన వర్షాలు కురవడం ప్రారంభమయ్యేది..మృగశిర కార్తెలోనే. దీంతో ఈ కార్తెకు అంతటి ప్రాధాన్యం. వాతావరణంలో మార్పులు- ఆరోగ్య సమస్యలు మృగశిర కార్తె రాగానే ఎండలు మండించే ఎండాకాలం నుంచి ఉపశమనం దొరుకుతుంది. వాతావరణం ఒక్కసారిగా చల్ల బడుతుంది. దీంతో శరీర ఉష్ణోగ్రతలో కూడా మార్పులు వస్తాయి. వర్షాకాలంలో సాధారణంగా వ్యాపించే జలుబు, జ్వరం, అస్తమా వంటి రోగాలు వ్యాపిస్తాయి.మృగశిర కార్తె రోజు ఇది తప్పకుండా తినాలిమృగశిర కార్తె రోజు కొన్ని ప్రాంతాల ప్రజలు బెల్లంలో ఇంగువ కలుపు కుని తింటారు. ఇది శరీరంలో ఉష్ణోగ్రత ప్రేరేపించి వర్షాకాలంలో సోకే వ్యాధులను అడ్డుకుంటుందని పెద్దల విశ్వాసం. మృగశిర కార్తెకు చేపలకు సంబంధం ఏమిటి? మృగశిర కార్తె మొదటి రోజు చేపలు తినే ఆచారం మన పూర్వీకుల నుంచి అనాదిగా వస్తోంది. మృగశిర కార్తె ఆరంభంలో వచ్చే వాతావరణ మార్పుల కార ణంగా శరీర ఉష్ణోగ్రత తగ్గిపోయి వ్యాధులు సంక్రమి ంచవచ్చు. ఇలాంటి వ్యాధుల నుంచి గట్టెక్కాలంటే చేపలు తినాల్సిందే! దీంతో గుండె జబ్బులు, ఆస్తమా రోగులకు ఉపశమనం కలుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో చేపలను ఇంగువలో, చింత చిగురులో పెట్టుకుని తింటారు. మృగశిరకార్తె రోజున ఏ ఇంట చూసినా చేపల పులుసే. చేపల కూర వంటకాలే కనిపిస్తుంటాయి.చేపలతో లాభాలు చేపల్లోని పోషకాలు గుండె జబ్బులని దూరం చేస్తాయి. వీటిల్లో మనకు అవసరమయ్యే ఎన్నో మాంస కృత్తులు, అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇవన్నీ మన శరీరానికి మేలు చేస్తాయి. చేపల్లోని ఐరన్ కంటెంట్, కాల్షియం, విటమిన్ డి, హిమోగ్లోబిన్ అనేక వ్యాధులను పారదోలుతాయి. హైదరాబాద్?లో చేప ప్రసాదంప్రతి ఏడాది మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ వేదికగా బత్తిని బ్రదర్స్ చేపమందు పంపిణీ చేస్తారు. ఉబ్బసం, అస్తమా వంటి వ్యాధులకు ఈ చేప మందు అద్భుతంగా పని చేస్తుందని విశ్వాసం. ఈ మందు కోసం దేశ విదేశాల నుంచి కూడా ఎంతోమంది వస్తారు.ఏది ఏమైనా ఎండాకాలం పోయి తొలకరి జల్లుల మృగశిర కార్తె ప్రవేశించనున్న ఈ శుభ సమయంలో వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని. అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుందాం.

గ్రామ కంఠం భూముల కబ్జా

- సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్



నవతెలంగాణ - ధన్వాడ

గ్రామ కంఠం భూములు కబ్జాకు గురయ్యాయని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ధన్వాడ మండలకేంద్రంలో తహసీల్దార్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ధన్వాడ గ్రామంలో గ్రామ కంఠం భూముల్ని కబ్జాకు గురవుతున్నాయని, గ్రామంలో ఎక్కడెక్కడ గ్రామ కంఠం భూములు ఉన్నాయో అక్కడ సర్వే చేయించి, సర్వే రిపోర్టును బయటపెట్టాలని డి మాండ్ చేశారు.అలాగే కబ్జా కోరల్లో ఉన్న భూముల్ని విడిపించి , వాటికి హ ద్దులు గుర్తించి, కంచే వేసి గ్రామ కంఠం భూములు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, కబ్జాకు గురైన గ్రామకంఠం భూములను పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని, అక్రమ నిర్మాణాలకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఐ పీసీ జిల్లా నాయకులు స్వామి, బాలయ్య, రమేష్, బాలరాజు, చినరాజు తదితరులు పాల్గొన్నారు.

జానపద కళాకారులకు గుర్తింపు కార్డుల అందజేత



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలంలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో శుక్రవారం ఆ గ్రామానికి చెందిన కళాకారుల బృందాల సభ్యులకు గ్రామ మాజీ సర్పంచ్ వి సత్యం, ఎంపీటీసీ ప్రతాఫ్ రెడ్డిలు గుర్తింప కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ రంగం, సెల్ ఫోన్లు వచ్చిన తర్వాత జానపద కళలు అంతరించిపోతు నాయని, ఈ సమయంలో కొల్లాపూర్ జానపద కళాకారుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, మండల కళాకారుల సంఘం అధ్యక్షులు గడ్డం యాదగిరి కృషితో మళ్లీ జానపద కళాకారులకు పూర్వ వైభవం తెచ్చేందుకు వారికి ప్రభుత్వం తరపున గుర్తింపు కార్డులు తెచ్చి ఇవ్వడం ప్రశంసించదగ్గ విషయమని అన్నారు. దేవుని తిరుమలాపూర్ గ్రామంలో శుక్రవారం 19 మంది కళాకారులకు ప్రభుత్వ నుంచి వచ్చిన గుర్తింపు కార్డులను అందజేసేందుకు కృషి చసిన వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పిల్లి యాదగిరి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, వార్డు సభ్యులు బొల్లె విష్ణు, కళా కారులు జీవరత్నం ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు

- నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్‌చార్జీ మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే స్పందించి ప్రజల కష్టాలు తీర్చడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్‌చార్జీ మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల పరిధిలోని జగబోయిన్ పల్లి గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను స్థానిక ఎమ్మెల్యే జనం పల్లి అనిరుద్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన నిధుల నుంచి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల దగ్గర బోరు వేయించడం జరిగింది. గ్రామ ప్రజల దాహం తీర్చిన సందర్భంగా కాం గ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు ఎమ్మె ల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీని యర్ నాయకులు సుధాకర్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి మధు సూదన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి హరికృష్ణ, గ్రామ అధ్యక్షులు టి శేఖర్ చారి, స య్యద్ అజార్, నరసింహ గౌడ్, జంగయ్య గౌడ్, శ్యామ్ గౌడ్. ఆర్.లక్ష్మయ్య. ఆర్.నరసింహ. ఆర్ రమేష్, లక్ష్మయ్య. టీ. సందీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి అనుమానాలు వచ్చిన 100 నెంబర్ కు బయలు చేయాలని పెద్దకొత్తపల్లి ఎస్ఐ సతీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతితులు, ప్రజలను తో కలసి సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత వివరాలు బ్యాంకు వివరాలు ఎవరితో పంచుకో రాదని, అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియాలో స్నేహం చేయరాదని, సెల్ఫోన్లో వచ్చే ఉద్యోగ అవకాశాలను, అధిక వడ్డీ ఇస్తామని ఇచ్చే ప్రకటనలను నమ్మరాదని, ప్రొఫైల్ ఫేస్బుక్లను లాక్ చేయాలని అపరిచితుల వ్యక్తులతో వచ్చే మాట్లాడరాదని, వారు అడిగిన బ్యాంకుకు సంబంధించిన వివరాలను తెలుపాలని సూచించారు. కార్యక్రమాల్లో ఏఎస్ఐ కురు మయ్య, పీసీ లు ఆంజనేయులు, రమేష్ పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలను విక్రయించే .. దుకాణాదారుల పేర్లను అందజేయాలి

- డీ ఈ ఓ గోవిందరాజులు

నవ తెలంగాణ - కందనూలు

జిల్లాలోని ప్రవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను విక్రయించే దుకాణాదారుల పేర్లను తమ కార్యాలయంలో అందజేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం, గోవింద రాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా మండలాల వారీగా 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను విక్రయించే దుకాణాదారుల పేర్లను ఈ నెల 10.06.2024. సాయంత్రం 5.00 గంటల లోపు తప్పక సమర్పించాలని ఆదేశించారు. ఆ తర్వాత ఇచ్చిన వారి పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణలోకి తీసుకోనబడవు.

ఎంజేపీటీబీసీ గురుకులంలో మెరిసిన సిద్ధార్థ విద్యార్థులు

నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రానికి చెందిన సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు మహాత్మ జ్యోతిబాపూలే టీబీసీ గురుకుల జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఎం జేపీ టీబీసీ గురుకుల జూనియర్ కళాశాలలలో 4 సీట్లు పొందినట్లు పాఠశాల నిర్వాహకులు ఎం. శ్రీనివాస్ గౌడ్, అకాడమిక్ అడ్వైజర్ ఏం విజయ్ గౌడ్ లు శుక్రవారం తెలిపారు. సీట్లు పొందిన డీ చరణ్, ఏ మోహన్ గౌడ్, కె వైష్ణవి, ఎం అరవింద్ విద్యార్థులను పాఠశాల నిర్వాహకులు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



ఈదురుగాలులకు రైస్‌మిల్లు ధ్వంసం

నవతెలంగాణ - ధరూర్



ఈదురుగాలులు భారీగా రావడంతో గద్వాల మండలం గోనుపాడు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఇమాన్ రైస్ మిల్లు ధ్వంసమైంది. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత, మున్సి పల్ చైర్మన్ టీ.ఎస్.కేశవ్‌తో కలిసి పరిశీలించారు.. అలాగే మనుషులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదని అడిగి తెలుసుకున్నారు. మిల్లు యజమాని కఫీల్‌ను పరామర్శించారు. వీరి వెంబడి కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు సూదన్ బాబు, కౌన్సిలర్ నరహరి గౌడ్, ఎల్లప్ప, మహ్మద్ ఇసాక్, నర్సింహులు, నాగేంద్రయాదవ్, జమ్మిచేడు సురేష్, కొటేష్, ఆనంద్, కొత్త గణేష్,సీ.వై.అనిల్, కురవ శ్రీనివాసులు, కుమ్మరి నారాయణ, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ ,పెస్టిసైడ్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో నూతనంగా లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్ , పెస్టిసైడ్స్ షాప్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను ఎంపీటీసీ గోవిందు రెడ్డి, షాప్ యజమాని కళ్యాణ్ కుమార్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్‌గౌడు, ఎంపీపీ విజయ్ , జెడ్పీటీసీ రాజశేఖర్, మండల అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి , సర్పంచ్ సంఘం మాజీ మండల అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బీఆర్ఎస్ నాయకులు రాము, అలీ, తాయప్ప, హరిప్రసాద్ గౌడ్ తిక్కన, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ , భాస్కర్, ఆనంద్ , ఖాజా, రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది సీపీఐ(ఎం)

• జిల్లా కార్యదర్శి వెంకటస్వామి



గట్టు : ప్రజల పక్షాన పోరాడేది సీపీఐ(ఎం) అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి - ఏ.వెంకటస్వామి అన్నారు. శుక్రవారం గట్టు మండలంలోని ప్రైవేట్ కమ్యూనిటీ హాల్లో సీపీఐ(ఎం)పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్థిక, సామాజిక స్థితిగతుల పైన నిరంతరం వారి పక్షాన ఉండి పోరాటాలు చేసి హక్కులు సాధించి పెట్టేదని అన్నారు. రాబోయే రోజుల్లో ఎర్రజెండాను ప్రతిపల్లెకు తీసుకుపోయే బాధ్యత కార్యకర్తలపై ఉందని, ఇప్పటికే దేశం, రాష్ట్రంలో ప్రజలు, రైతులు ,కార్మికులు , వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు ఎన్నో ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికీ దేశంలో 40 శాతం మంది దారిద్ర రేఖకు దిగువన ఉన్నారని , ఉపాధి అవకాశాలు లేక గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణాలకు వలస పోతున్నారని , మహిళల పై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు పెరిగిపోయి రైతులు అప్పుల ఊబీలో కోరుకుపోతున్నారని వాపోయారు. వృత్తులు కనుమరుగై ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. నిరుద్యోగం, పేదరికం, దరిద్రం, దోపిడీ, అణిచివేత , ధౌర్జన్యాలు, దాడులు పెరిగిపోయాయని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు సామాజికంగా , ఆర్థికంగా ఇబ్బందుల గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే దేశం, రాష్ట్రంలో ప్రజలకు సంబంధించి సమస్యల పరిష్కారంలో ఈ బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారు పార్టీలు ఎక్కడ చొరవ చూపడం లేదని, కేవలం సంక్షేమ పథకాల పేరుతో ప్రజల మభ్యపెట్టి దేశ సంపదను వనరులను , ఖనిజ సంపదను దోచి పెట్టుబడుదారులకు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంపాదన కాపాడడానికి సీపీఐ(ఎం) నాయకులు ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వీ.వీ నరసింహ, జీ. రాజు, ఏ.నర్మద మండల కార్యదర్శి ఆంజనేయులు , కమిటీ సభ్యులు ఉరుకుందు, నారాయణ, నర్సింలు, పార్టీ సభ్యులు శివప్ప, నాగార్జున, తొండి నర్సింలు, స్వామి, సవారి సామేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థల్లో .. యూనిఫామ్,బుక్స్అమ్మకాలు నిలిపివేయాలి

• పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్‌బాషా



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో యూనిఫామ్, షూ, బుక్స్ వంటివి అమ్మకాలు చేయవద్దని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చాంద్ భాషా డిమాండ్ చేశారు. హైదరాబాద్ డీ. ఈ. ఓ ఇచ్చిన సర్క్యులర్‌ను జోగులాంబ గద్వాల జిల్లాలో కూడా అమలు చేయాలని, ప్రైవేట్ స్కూల్స్ లో యూనిఫామ్, షూ, బెల్ట్, స్టేషనరీ, పుస్తకాలు వంటివి అమ్మడం నిషేధం అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తూ పిల్లల తల్లిదండ్రుల నుంచి పుస్తకాలు, టై, బెల్ట్, షూల పేర్లతో ముక్కుపిండి వసూలు చేస్తున్నారని, ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ విద్యా సంస్థల్లో పాఠ్యపుస్తకాలు అమ్మడం నేరమని ప్రభుత్వం నుంచి సర్క్యులర్ విడుదల చేయాలని కోరారు. అను మతులు లేని పాఠశాలలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పీడీఎస్‌యూఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు తిరుమల్ , సురేందర్ , తిరుమల్ , మునాఫ్ ,శివ ,చోటు గౌడ్ పాల్గొన్నారు.

పక్కాగా.. గ్రూప్-1 పరీక్ష నిర్వహించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ నెల 9 వ తేదీన నిర్వహించనున్న టీజీపీఎస్సీ గ్రూప్ -1 పరీక్షకు పక్కాగా ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టరు పరీక్ష రాసే అభ్యర్థుల కోసం శుక్రవారం పలు సూచనలు జారీ చేశారు. ఈ నెల 9వ తేదిన జరిగే గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు 14 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. దాదాపు 5,233 మంది అభ్యర్థులు పరీక్షకు హాజర వుతున్నారని పేర్కొన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష హాలుకు హాల్ టికెట్‌తో పాటుగా ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, పాన్ కార్డ్, ఓటరు ఐడీ కార్డు, ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తిం పు కార్డులలో ఏదో ఒకటి బ్లూ / బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌ను తప్పనిసరిగా తీసుకెళ్లాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎవ్వరికి కూడా మొబైల్ ఫోన్లు అనుమతించ బడదని, చీఫ్ సూపరింటెండెంట్లకు మాత్రమే అత్యవసర సేవలకు అను మతించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్ష సమ యం పూర్తయ్యే వరకు పరీక్ష హాల్ నుంచి బయటకు వెళ్ళే ందుకు అనుమతించబడదని, పరీక్ష హాల్‌ను వదలి వెళ్లే ముందు, అభ్యర్థి ఓఎమ్మార్ ఆన్సర్ షీట్‌ను ఇన్విజి లేటర్‌కు అందజేయాలని, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్ ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాల్ నుంచి బయటకు అనుమతి ంచబడరని, అభ్యర్థి ఎవ రైనా తన బయోమెట్రిక్‌ను ఇవ్వక పోతే వారి ఓఎమ్మార్ ఆన్సర్ షీట్ మూల్యాంకనం చేయ బడదని తెలిపారు. చేతులకు మెహంది, టాటూలతో పరీక్షకు వెళ్లకూడదని, ఒకవేళ ఉంటే బయోమెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్ పడకపో వచ్చునని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు షూ, సాక్స్ ధరించరాదని, కేవలం చెప్పులు మాత్రమే ధరిం చాలని,



పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశించడానికి ఉదయం 09.00 గంటల నుంచి 10.00 గంటల వరకు అనుమతి ఉంటుం దని, ఆ తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష హాల్‌లోకి అనుమతించబడరని పేర్కొ న్నారు. పరీక్ష కేంద్రం మెయిన్ గేట్ ఉ.10.00 గంటలకు మూసి వేయబడుతుందని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా తమ పరీక్షా కేంద్రాన్ని సంద ర్శించి, పరీక్షా కేంద్రం ఖచ్చి తమైన ప్రదేశాన్ని తెలుసు కోవాలని కోరారు. పరీక్ష కేంద్రం లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైలు ఫోన్‌లు, కాలిక్యులేటర్లు, చేతి గడియారాలు, బంగారు ఆభర ణాలు, హాండ్‌బ్యాగ్ లు, బ్లూటూత్ డివైస్ లు, పెన్ డ్రైవ్ లు, రైటింగ్ ప్యాడ్‌లు, తెల్ల కాగితాలు అనుమ తించబడవని తెలి పారు. పరీక్ష రాసే అభ్యర్థుల సౌలభ్యం కోసం, సమ యా న్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగించబడుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ సూచనలు విధిగా పాటించాలని సూచించారు.

'బడిబాట'ను నిబద్ధతతో నిర్వహించాలి

• కలెక్టర్ బీ.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల



బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలనే సంకల్పంతో ఈ నెల 6 నుంచి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని అధికారులు నిబద్ధతతో పని చేయాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, ముసిని వెంకటేశ్వర్లుతో కలిసి సంబంధిత శాఖాధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బడిబాట కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో చదువు మధ్యలో మానేసిన విద్యార్థులు తిరిగి పాఠశాలల్లో చదువుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించా లన్నారు. జిల్లాలో పత్తి పొలాల్లో పనిచేసేందుకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఎక్కువమంది డ్రాప్ అవుట్స్ అవుతుం డడంతో చదువులో వెనకబడు తున్నార న్నారు. బాల కార్మికులు కూడా ఎంత మంది ఉన్నారు, ఎక్కడెక్కడ పని చేస్తున్నారో సంబంధిత అధికారులు వివరాలు సమర్పించాలని ఆదేశించారు. బడి మానేసిన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల నుంచి ఒకటవ తరగతిలో, ప్రాథమిక పాఠశాలల నుంచి ఆరో తరగతిలో ఎంత మంది విద్యార్థులు చేరుతున్నారో పక్కా వివరాలు ఎప్పటికప్పుడు సేకరించి పంపాలని ఆదేశించారు. ఏ ఒక్క విద్యార్థి బడిబయట ఉండకుండా పాఠశాలల్లో చదువుకునేలా మండల స్థాయిలో, గ్రామ స్థాయిలోనూ సంబంధిత అధికారులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించుకుని వివరాలు ఎప్పటికప్పుడు పంపిం చాల న్నారు. పాఠశాలల్లో గతంలో ఎంత మంది పిల్లలు ఉండేవారు, ఈ విద్యా సంవత్సరం ఎవరెవరు రావడం లేదనే వివరాలు ఉపాధ్యాయులు, సంబంధిత ప్రధానో పాధ్యాయులకే ఎక్కువగా తెలుస్తుందని వారి సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు.. సీఆర్పీలు ఇప్పటికే ఇంటింటికీ తిరిగి బడిఈడు పిల్లలందరూ పాఠశా లల్లో చదువుకునేలా అవగాహన కల్పిస్తుండడంతో వారు వంద శాంతం మెరుగైన పనితీరు కనబరిచేలా విద్యాశాఖ అధికారులు తరచూ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కస్తూర్బా పాఠశాలల్లో సీటు లభించని అమ్మాయిలకు ఆయా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే విధంగా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పిల్లలు బడి మధ్యలో మానే యడానికి తల్లిదండ్రులు చెబుతున్న కారణాలు, ఏర్పడు తున్న ఇబ్బందులు ఏమిటో తెలుసుకొని వాటిని పరిష్కరి ంచాలని చెప్పారు. అదేవిధంగా పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంటర్, పాలిటెక్నిక్ పై చదువులు చదువు కొనుటకు అవగాహన కల్పించాలన్నారు. పిల్లలను బడికి పంపకుండా పనిలో పెట్టుకుంటే చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటామో తెలియజేసే అంశాలతో కరప త్రాలు ముద్రించి పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫలితంగా జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించే అవకాశం ఉందన్నారు. ఈ నెల 12న పాఠశాలలు ప్రారంభమయ్యే రోజు నుంచే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య, నోట్ పుస్తకాలను అందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు.. గత విద్యా సంవత్సరం పదో తరగతి ఫలి తాల్లో జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో చివరి నుంచి రెండో స్థానంలో ఉండడంతో ఈ విద్యా సంవత్సరం మెరు గైన స్థానాన్ని సాధిం చేందుకు ఇప్పటి నుంచే ఆయా పాఠశా లలకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు. బడిబాట సందర్భంగా నిర్వహించే అన్ని కార్యక్రమాలను విజయ వంతం చేసేందుకు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతి నిధులు, ఉపాధ్యాయులు సహకరి ంచాలని కోరారు. ప్రతి ఒక్కరి తోడ్పాటుతో మన జిల్లా అక్షరాస్యతలో ముందుండేలా కృషి చేద్దామని ఆకాంక్షించారు. అనంతరం మండ లాల వారీగా విద్యార్థుల వివరాలు, బడిబయటి విద్యార్థుల సంఖ్య, బడిబాట విజయవంతానికి చేసిన ప్రణాళికలు వివ రాలు సంబంధిత మండల విద్యాధికారులు, ఎంపీ డీవోలు, పుర కమిషనర్లను అడిగి తెలుసు కున్నారు. ష సమావేశంలో ఆర్డిఓ రామచందర్, జిల్లా విద్యా శాఖ అధికారి ఇందిర,జిల్లా అధికారులు, ఎంపీడీ వోలు, ఎంఈఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

• 105 మంది పోలీస్‌లతో పటి బందోబస్తు ఏర్పాటు

• ఎస్పీ రితిరాజ్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జోగుళాంబ గద్వాల్ జిల్లాలో తేది: 09-06-2024 (ఆదివారం) (టీజీపీఎస్సీ) గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల దగ్గర ఎలాంటి అవాం చనీయ సంఘటనలు జరుగకుండా 105 మంది పోలీస్ సిబ్బందితో పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలు గద్వాల్ టౌన్-11, గద్వాల్ రూరల్-1 ఎర్రవల్లి-2 కలవు. మొత్తం 5231 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 06:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గం: వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల నుంచి 100 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు , పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మూసి వేయాలని, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్స్ పెట్టరాదని అన్నారు. అభ్యర్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పరీక్షా సమయానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

అలంపూర్‌లో భారీ వర్షం



నవతెలంగాణ - అలంపూర్

అలంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం మండలంలో భారీ వర్షం కురిసింది. దీంతో గ్రామాలోని రోడ్లు జలమయ మయ్యాయి. ఈ వారంలోనే ఒకరోజు 72.4మిల్లి మీటర్లు, మరో రోజు 68.4 మిల్లి మీటర్లు వర్షం కురిసింది. వర్షాకాలానికి ముందే భారీ వర్షాలకు వేయడంతో రైతుల్లో ఆనందం నెలకొంది. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



సమయానికి ఆర్టీసీ బస్సులను నడిపించాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ - నారాయణపేట

విద్యాసంస్థల పునః ప్రారంభ సందర్భంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడిపించాలనీ పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ కోరారు. శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డీఎం సాయి సుధాకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు విద్యను అభ్యసించడానికి రవాణా సౌకర్యం చాలా అవసరం అని, రవాణా సౌకర్యం సరిగా లేకపోతే మధ్యతరగతి విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేసే పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టడంతో బస్సులు కిక్కిరిసిపోతున్న పరిస్థితి ఉన్నదని పేర్కొన్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని డీఎం చొరవ తీసుకొని విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా సమయానికి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్‌లను నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు బన్నీ, మహేష్, లాలేష్, అశోక్, సురేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు.. మృతిచెందిన హెడ్ కానిస్టేబుల్ ఎం. ప్రసాద్ కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కును శుక్రవారం అందజేసినట్లు ఏవో సతీష్ తెలిపారు. ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ 2024 జనవరి నెలలో అనారోగ్యంతో మృతిచెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు రూ.8 లక్షల భద్రత ఎక్స్ గ్రేసియ చెక్కును అందించారు. పెన్షన్, ఇతర ప్రయోజనాలను త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకుం టామన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ నాగేంద్ర, సీనియర్‌అసిస్టెంట్ వినోద్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పత్తిపంట సాగుపైనే.. మండల రైతుల ఆసక్తి



గట్టు : ఈ ఏడాది పత్తి పంట సాగుపైనే మండలంలోని రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. గత అనుభవంతోనే ఈ సారి పత్తి పంటను సాగు చేసేందుకు సిద్ధమవుతుండటంతో పత్తి విత్తనాలకు డిమాండ్ పెరుగుతోంది. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబో మంటున్న పరిస్థితి దాపురించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఏడాది పత్తి పంటను సాగు చేసేందుకు జిల్లా రైతులు అధికంగా ఆసక్తి చూయిస్తున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి పత్తి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశాలు లేకపోలేదు. అంచనాలకు మించిన ధరలు అంత ర్జాతీయ మార్కెట్లో ధరల హెచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని, ప్రచారం జరిగిన ప్పటికీ గత ఏడాది పత్తి ధరలు అంచనాలకు మించి పలికింది. దీంతో తెల్ల బంగారం సిరులు కురిపిం చడంతో ఈ సారి కూడా రైతులు పత్తి సాగుపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో దాదాపు ఐదువేల ఎకరాలకు పైగా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు, విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబడులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోక పోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేం దుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగిపోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు.. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగనుంది. మూడు, నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈ సారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు.